జనం గుండె చప్పుడు

# మహానాడు

www.mahanaadu.com

డిజిటల్ న్యూస్ పేపర్ || గురువారం 23, మే 2024 || ఎడిటర్ : మార్తి సుబ్రహ్మణ్యం


## ప్రజల్ని, ప్రజాస్వామ్యాన్నీ జగన్ ఖూనీ చేశాడు

- టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్



మంగళగిరి,మహానాడు:
సొంత బాబాయ్‌ని, ఓటేసి గెలిపించిన ప్రజల్ని, చివరికి ప్రజాస్వామ్యాన్నీ ఖూనీ చేశాడు వైఎస్ జగన్ మోహన్ రెడ్డి. మాచర్ల నియోజకవర్గం పాల్వాయి గేట్ పోలింగ్ కేంద్రంలో ఈవీఎంని వైసీపీ ఎమ్మెల్యే పిన్నెల్లి రామకృష్ణారెడ్డి ధ్వంసం చేశాడు. ఓటమి భయంతో ఈవీఎంల ధ్వంసంతోపాటు దాడులకి తెగబడిన పిన్నెల్లి రామకృష్ణారెడ్డిపై ఎన్నికల సంఘం కఠినచర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నాను. వైసీపీ ఫ్యాక్షన్ పాలిటిక్స్‌కి జూన్ 4న ప్రజలు అసలు సిసలు తీర్పు ఇవ్వబోతున్నారు.

## పిన్నెల్లిని పట్టుకోలేరా?..

# హవ్వ! వీళ్లేం పోలీసులు?

- సోషల్‌మీడియాలో పోస్టింగులు పెట్టిన వారిని వేరే రాష్ట్రానికి వెళ్లి మరీ పట్టుకొచ్చారే?
- ఎంపి రఘురామకృష్ణంరాజును అర్ధరాత్రి అరెస్టు చేశారే?
- జగన్‌పై రాయి వేసిన వారిని గుర్తించారే?
- మరి పిన్నెల్లిని మాత్రం పట్టుకోలేరా?
- ఆయన ఫోన్లపై ఇంటలిజన్స్ నిఘా ఉండదా?
- ఆరోజే పోలింగ్ ఆఫీసర్ ఎందుకు ఫిర్యాదు చేయలేదు?
- ఈవీఎం ధ్వంసంపై సీఈఓ ఎందుకు ప్రకటన చేయలేదు?
- మీడియాలో వచ్చేవరకూ పోలీసు-ఈసీ నిద్ర పోతోందా?
- పిన్నెల్లి విధ్వంసాన్ని సిట్ ఎందుకు గుర్తించలేదు?
- పిన్నెల్లికి పోలీసు బాసులే సహకరిస్తున్నారా?
- హైదరాబాద్‌లో పిన్నెల్లికి ఓ మీడియా సంస్థ సహకరించిందా?
- జాతీయ స్థాయిలో ఏపీ పోలీసు పరువు పోయిందా?
- సోషల్‌మీడియాలో పోలీసు-ఈసీపై విమర్శల వర్షం

(మార్తి సుబ్రహ్మణ్యం)

పోలింగ్‌బూత్‌లోకి వెళ్లి ఈవీఎంను ధ్వంసం చేసి.. అడ్డుకున్న పోలింగ్ ఏజెంట్‌పై హత్యాయత్నం చేసి.. తిరగబడిన మహిళలను బూతులు తిట్టిన మాచర్ల ఎమ్మెల్యే పిన్నెల్లి రామకృష్ణారెడ్డి, ఆయన సోదరుడిని పట్టుకోవడంలో ఏపీ పోలీసులు విఫలమయ్యారా? జగన్ సర్కారుకు వ్యతిరేకంగా సోషల్‌మీడియాలో పోస్టింగులు పెట్టిన వారిని.. సరిహద్దులు దాటి అరెస్టు చేసిన పోలీసులు, పిన్నెల్లిని అరెస్టు



చేయడంలో చేతులెత్తేశారా? జగన్‌పై రాయి దాడి చేసిన వారిని దుర్భిణి వేసి పట్టుకున్న ఆంధ్రా పోలీసులు, హైదరాబాద్ పరారయిన పిన్నెల్లి ఎక్కడున్నారో కనిపెట్టలేరా? ఖాకీల ఇంటలిజెన్సీ అంద మందగించిందా? అసలు పోలీసుశాఖలోని ఒక వర్గమే పిన్నెల్లిని రక్షిస్తోందా?

హైదరాబాద్‌లో పిన్నెల్లికి వైసీపీకి అనుబంధ చానెల్ ఆశ్రయమిచ్చిందా? ఆ చానెల్ వాహనాల్లో పిన్నెల్లి స్వేచ్ఛగా సంచరించారా? దేశం దాటేందుకు ఆ ఛానెల్ ప్రతినిధి సహకరించారా? ఫోన్ నెంబర్లపై కన్నేసి ఆనుపానులు కనిపెట్టాల్సిన నిఘా విభాగం, పిన్నెల్లి ఎక్కడుందో తెలుసుకోలేనంత మొద్దు నిద్ర పోతుందా? అంటే అధికార పార్టీ ఎమ్మెల్యేకు పోలీసులే సహకరిస్తున్నారా?.. ఇవీ మాచర్ల వైసీపీ ఎమ్మెల్యే పిన్నెల్లి రామకృష్ణారెడ్డి అరెస్టు అంశంలో, పోలీసుల వైఫల్యంపై సోషల్‌మీడియాలో వెల్లువెత్తుతున్న దాడి.

పోలింగ్ స్టేషన్‌లో ఈవీఎంను ధ్వంసం చేసి, అడ్డుకున్న బూత్ ఏజెంట్‌పై గొడ్డలితో దాడి చేసిన మాచర్ల వైసీపీ ఎమ్మెల్యే పిన్నెల్లి రామకృష్ణారెడ్డి అరెస్టులో పోలీసుల వైఫల్యం స్పష్టంగా కనిపిస్తోంది.

మిగతా.. 2లో




## ఈవీఎంలను ధ్వంసం చేయడాన్ని తీవ్రంగా పరిగణించిన ఈసీ

- బాధ్యులైన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆదేశాలు జారీ

అమరావతి, :
మాచర్ల అసెంబ్లీ నియోజకవర్గంలోని పీఎస్ నంబర్ 202తో పాటు 7 పోలింగ్ కేంద్రాల్లో ఈవీఎంలను ధ్వంసం చేయడం జరిగింది. పీఎస్ నంబర్ 202 లో జరిగిన ఘటనలో సిట్టింగ్ ఎమ్మెల్యే పీ రామకృష్ణారెడ్డి వెబ్ కెమెరాలో రికార్డయ్యారు. ఈవీయంల ధ్వంసం ఘటనకు సంబం ధించి కేసు దర్యాప్తులో సహకరించేందుకు పల్నాడు జిల్లా ఎన్నికల అధికారులు అటువంటి అన్ని పోలింగ్ స్టేషన్ల వీడియో ఫుటేజీని పోలీసులకు అందజేశారు.

విచారణలో ఎమ్మెల్యే పేరును నిందితుడిగా చేర్చినట్లు పోలీసులు తెలిపారు. ఈ విషయాన్ని ఈసీ చాలా తీవ్రంగా పరిగణిస్తూ, ఈ ఘటనల్లో ప్రమేయం ఉన్న వ్యక్తులందరిపై కఠిన చర్యలు తీసుకోవాలని డీజీపీకి తెలియజేయాలని సీఈవో ముఖేష్ కుమార్ మీనా ను ఆదేశించింది. తద్వారా ఎన్నికలు శాంతియుతంగా నిర్వహించే విషయంలో భవిష్యత్తులో ఎవరూ ఇటువంటి దుశ్చర్యలకు సాహసం చేయరని ఈసీ భావిస్తున్నది.




## పిన్నెల్లిపై కేసు నమోదు

### అజ్ఞాతంలోకి గాయపడ్డ శేషగిరిరావు

మాచర్ల,మహానాడు
పల్నాడు జిల్లా మాచర్ల నియోజకవర్గం రెంటచింతల మండలంలోని పాల్వాయ్ గేట్ లో ఎన్నికల రోజున పోలింగ్ కేంద్రం లో ఈవిఎం ను ధ్వంసం చేసిన మాచర్ల ఎమ్మెల్యే పిన్నెల్లి రామకృష్ణారెడ్డి పై పోలీసులు కేసు నమోదు చేశారు ఈ నెల 13 న ఎమ్మెల్యే పిన్నెల్లి తన అనుచరులతో పోలింగ్ బూత్ నెంబరు 202 ను ధ్వంసం చేయగా అక్కడే ఉన్న టీడీపీ ఏజెంట్ నంబూరి శేషగిరిరావు ఎమ్మెల్యే ను నిలువరించే ప్రయత్నం చేశారు.

పోలింగ్ బూత్ నుంచి బయటకు వచ్చిన ఎమ్మెల్యే పిన్నెల్లి ని స్థానికులు ప్రశ్నించడం తో వారిని దూషిస్తూ ఎమ్మెల్యే అక్కడనుంచి వెళ్లిపోయాడు అనంతరం ఎమ్మెల్యే పిన్నెల్లి అనుచరులు శేషగిరిరావుపై దాడి చేసి తీవ్రంగా గాయపరిచారు ముందుగా గుర్తు తెలియని వ్యక్తులు ఈవీఎం ను ధ్వంసం చేశారని పోలీసులు కేసు నమోదుచేసి పోలింగ్ బూత్ వెబ్ కెమెరా లో ఎమ్మెల్యే పిన్నెల్లి ధ్వంసం చేసినట్లు

మిగతా.. 2లో

## వెంకన్నను దర్శించుకున్న సీఎం రేవంత్



- అందరూ మంచిగుండాలె

తిరుపతి:
తిరుమలలో శ్రీవెంకటేశ్వరస్వామిని తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి కుటుంబం దర్శించుకుంది. రేవంత్ తన మనుమడితో కాసేపు సందడి చేశారు. మనుమడి పుట్టు వెంట్రుకల కోసం ఆయన తిరుమల వచ్చారు. పుట్టు వెంట్రుకల కార్యక్రమం పూర్తయిన తర్వాత, రేవంత్ కుటుంబం వైకుంఠం క్యూ ద్వారా వెళ్లి ముడుపులు సమర్పించారు.

రెండు రాష్ట్రాల ప్రజలు బాగుండాలని, రెండు రాష్ట్రాలు అభివృద్ధి చెందాలని కోరుకున్నానని రేవంత్ మీడియాకు చెప్పారు. తెలంగాణ నుంచి వచ్చే భక్తుల సౌకర్యం కోసం ఒక సత్రం, కల్యాణమండపం నిర్మించాలని భావిస్తున్నా మన్నారు. రాబోయే కొత్త ప్రభుత్వంతో సత్సంబంధాలు ఉండాలని కోరుకున్నా నని రేవంత్ చెప్పారు.



## తాడిపత్రి ఘటనలో అమాయకులపై

# అక్రమ కేసులు

- పక్క జిల్లా డీఎస్పీ చైతన్య ఎవరి అనుమతితో వచ్చి తాడిపత్రిలో దాడులు చేశారు?
- పిన్నెల్లి చేసిన సిగ్గుమాలిన పనిని దేశం మొత్తం చూసింది
- రాష్ట్రంలో అల్లర్లకు కారణం వైసీపీ నేతలే... అయినా టీడీపీపై నిందలు
- టీడీపీ నేతలు దేవినేని ఉమామహేశ్వరరావు, మాజీ ఎమ్మెల్సీ దీపక్ రెడ్డి

అమరావతి :
తాడిపత్రిలో జరిగిన అల్లర్లలో సంబంధంలేని వారిపై కేసులు పెట్టి వేధిస్తున్నారని టీడీపీ నేతలు దేవినేని ఉమామహేశ్వర రావు, మాజీ ఎమ్మెల్సీ దీపక్ రెడ్డి అన్నారు. జిల్లాతో సంబంధంలేని డీఎస్పీ చైతన్య అర్ధరాత్రి పూట జేసీ ఇంట్లోకి దూరి సిబ్బంది, పొరుగువారిపై దాడులకు పాల్పడ్డారన్నారు.

బుధవారం సచివాలయంలో సీఈవో ముఖేష్ కుమార్ మీనాను కలిసి వినతిపత్రం అందించారు. అనంతరం మీడియాతో దేవినేని ఉమామహేశ్వరరావు మాట్లాడుతూ.... “తాడిపత్రిలో టీడీపీకి చెందిన వారినే ఎక్కువమందిని కేసుల్లో ఇరికించారు. పెద్దారెడ్డి, ఆయన కుమారుడు అక్రమాలకు పాల్పడ్డారు. 728 మందిని నిందితులుగా చూపిస్తున్నారు.



కిందిస్థాయిలోని పోలీసులు టీడీపీకి చెందిన వారినే ఎక్కువ మందిని చూపిస్తున్నారు.

దీపక్ రెడ్డి, పవన్ రెడ్డిపై 307 సెక్షన్ నమోదు చేశారు. కౌంటింగ్ రోజున మళ్లీ అరాచకాలకు పాల్పడాలని చూస్తున్నారు. సీఈసీ నిష్పక్షపాతంగా వ్యవహరించాలి. తప్పుడు కేసుల్లో అమాయకులను ఇరికించొద్దు. జగన ప్రమాణస్వీకారం నాడు దేశం మొత్తం ఏపీ వైపు చూసేలా చేస్తానన్నాడు. తెనాలిలో అన్నాబత్తిన శివకుమార్ బూత్ లో ఓటరును కొట్టారు...ఇది దేశం మొత్తం చూసింది. బీహార్ లో నాడు జరిగిన ఘటనలు ఇప్పుడు ఏపీలో జరుగుతున్నాయి.

ఓటర్ల ముందు పోలింగ్ రోజును ఓటరును కొట్టారు. జవహర్ రెడ్డి ఆధ్వర్యంలో జరిగిన ఎన్నికల ప్రకయలో పాల్వాయి గేటులో పిన్నెల్లి రామకృష్ణారెడ్డి

మిగతా.. 2లో

## పిన్నెల్లి ఈవీఎమ్‌ను బద్దలు కొట్టినా ఎలాంటి చర్యలు లేవు?

- పోలింగ్ తర్వాత పిన్నెల్లి నాయకత్వంలో అల్లర్లు, అరాచకాలకు అంతు లేదు
- ఎన్నికల్లో అడ్డదారిలో గెలిచేందుకు ప్రత్యర్థులపై దాడులకు తెగబడ్డ పిన్నెల్లి బ్రదర్స్
- టీడీపీ రాష్ట్ర అధ్యక్షులు కింజరాపు అచ్చెన్నాయుడు



విజయవాడ, మహానాడు:
ఎన్నికలు జరిగిన రోజున ఈవీఎంను బద్దలు కొట్టడం అంటే రాజ్యాంగ స్ఫూర్తిని, ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేసినట్లే. పోలింగ్ జరిగిన నాటి నుండి పల్నాడు జిల్లాలో అల్లర్లు, అరాచకాలు పెద్ద ఎత్తున చోటుచేసుకున్నాయి. మాచర్ల ఎమ్మెల్యే పిన్నెల్లి రామకృష్ణారెడ్డి, ఆయన సోదరులు సృష్టించిన అరాచకం అంతా ఇంతా కాదు. వైసీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుండి సామాన్యులపై వరుసగా దాడులకు

మిగతా.. 2లో

జనం గుండె చప్పుడు
# మహానాడు
2
www.mahanaadu.com
డిజిటల్ న్యూస్ పేపర్ ‖ గురువారం 23, మే 2024

## పిన్నెల్లి ఈవీఎమ్‌ను బద్దలు కొట్టినా ఎలాంటి చర్యలు లేవు?

(మొదటిపేజీ తరువాయి..)

పాల్పడుతూనే ఉన్నారు.

ఎన్నికల్లో ఎలాగైనా గెలవాలని ప్రత్యర్థులపై పిన్నెల్లి బ్రదర్స్ అతని అనుచరులు కలిసి దాడులకు తెగబడ్డారు. పోలింగ్ రోజు వారు సృష్టించిన అరాచకాలకు ప్రజలు బెంబేలెత్తిపోయారు. ఈ అరాచకాలన్నీ పోలీసుల కనుసన్నల్లోనే జరుగుతున్నా పోలీసులు వైసీపీ గూండాలకు అడ్డుచెప్పడం మానేసి అధికార పార్టీకి కొమ్ము కాస్తున్నారు.

పోలింగ్ రోజున పిన్నెల్లి స్వయంగా ఈవీఎమ్ ను బద్దలు కొట్టడం, టీడీపీకి ఓటు వేసిన సానుభూతి పరులపై దాడులకు పాల్పడటం వంటి ఘటనలు వైసీపీ ఓటమి పాలవుతుందని భయంతో అరాచకాలకు సృష్టిస్తున్నరు. ఈ ఘటనలపై ఎన్నికల కమీషన్, పోలీసు వ్యవస్థ పిన్నెల్లిపై కఠిన చర్యలు తీసుకోవాలని ప్రజలు, ప్రతిపక్షాలు డిమాండ్ చేస్తున్నాయి.

## దీనికి ఎవరు బాధ్యత వహిస్తారు?




**హైదరాబాద్:**


ఎంజీఎం ఆసుపత్రిలో 5 గంటలు కరెంట్ లేకపోవడంపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆందోళన వ్యక్తం చేశారు. తెలంగాణ రాష్ట్రంలో కరెంట్ కోతలు లేవని చెబుతున్న సీఎం, మంత్రులు ఎంజీఎం ఆసుపత్రిలో ఏకబిగిన 5 గంటలు కరెంటు లేక రోగులు అవస్థలు పడిన వైనానికి, ఎవరు బాధ్యత వహిస్తారని ప్రశ్నించారు. ఆ మేరకు ఆయన ట్వీట్ చేశారు.

నవజాత శిశువుల నుండి వృద్ధ రోగుల వరకు MGM ఆసుపత్రిలో 5 గంటల విద్యుత్ కోత ఏర్పడటం బాధాకరం. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రపంచ స్థాయి మౌలిక సదుపాయాలను నిర్మించడం తప్ప, ఉన్న ఆసుపత్రులను కూడా నిర్వహించలేక పోయింది.

కరెంటు కోతలు లేవని సీఎం, ఆయన మంత్రులు పదే పదే చెబుతున్నారు. దీనికి ఎవరు బాధ్యత వహిస్తారు?

## ప్రత్యేక ప్యాకేజీతో 'భారత్ గౌరవ్' రైలు

- జూన్ 7వ తేదీన చెన్నైలో బయలుదేరి 19న తిరుగు ప్రయాణం



విజయవాడ, నేపాల్, ముక్తినాథ్, దివ్య దేశం యాత్ర ప్రత్యేక ప్యాకేజీతో 'భారత్ గౌరవ్' రైలును నడపనున్నారు. జూన్ 7వ తేదీన చెన్నైలో బయలుదేరి 19న తిరుగు ప్రయాణం అవుతుంది. విజయవాడ డివిజన్ పరిధిలోని గూడూరు, నెల్లూరు, ఒంగోలు, చీరాల, గుంటూరు, మిర్యాలగుడ, సికింద్రాబాద్, ఖాజీపేట మీదగా నైమిశారణ్యం, ముక్తినాథ్, ఖడ్మండు, పశుపతినాథ్, అయోధ్య తదితర ప్రాంతాలకు చేరుతుంది. టీ, టిఫిన్, భోజనం, హోటల్ గదులు, రవాణాతో కలిపి టికెట్ ఒక్కొక్కరికీ సెకెండ్ ఏసీలో రూ.59,950, థర్డ్ ఏసీలో రూ.54,900, స్లీపర్ తరగతిలో రూ.45,900 ఉంటుంది. టికెట్ల బుకింగ్ ఇతర వివరాలకు 93550 21516 నంబరులో సంప్రదించవచ్చని రైల్వే అధికారులు తెలిపారు.

## పిన్నెల్లిపై కేసు నమోదు

(మొదటిపేజీ తరువాయి..)

నిర్ధారణ కావడంతో పిన్నెల్లి పేరు కూడా ఎఫ్ఐఆర్ లో చేర్చారు. గాయపడ్డ శేషగిరిరావు గుంటూరు లోని ఓ ఆసుపత్రిలో చికిత్స పొంది, అనంతరం ఎమ్మెల్యే నుంచి ప్రాణ హాని ఉందని తెలుసుకుని అజ్ఞాతంలోకి వెళ్లారు.

ఎన్నికల రోజు టీడీపీ శ్రేణులపై దాడులు,కారంపూడిలో అల్లర్లు సృష్టించిన పిన్నెల్లి సోదరులు అరెస్ట్ భయంతో ఇప్పటికే మాచర్ల నియోజకవర్గాన్ని వదిలి అజ్ఞాతంలోకి వెళ్లిపోయారు.

## తాడిపత్రి ఘటనలో అమాయకులపై అక్రమ కేసులు

(మొదటిపేజీ తరువాయి..)

ఈవీఎం ధ్వంసం చేశాడు. దేశం మొత్తం ఇప్పుడు రాష్ట్రం వైపు చూస్తుంది. ఈవీఎం పగలగొట్టి దేశం దాటిపోవాలని చూస్తున్నాడు. పోలింగ్ బూత్ లో ఏజంట్ పై దాడి చేశారు. తురకా కిశోర్ అనే వ్యక్తి కూడా దాడులకు పాల్పడ్డారు. ఇతను గతంలో బోండా ఉమ, బుద్దా వెంకన్నపై దాడికి పాల్పడ్డాడు. వారిని ఇప్పటికీ అరెస్టు చేయలేదు.

13న ఈవీఎం పగలగొట్టినా పిన్నెల్లిపై చర్యలు తీసుకోలేదు. వీఆర్వో ఇచ్చిన ఫిర్యాదులో పోలింగ్ సిబ్బంది, అధికారులు ఈ ఘటనను సీఈవో దృష్టికి తీసుకురాలేదు. 15న ఇచ్చిన ఫిర్యాదులో కూడా సీసీ రికార్డులో రికార్డు అయినా గుర్తు తెలియని వ్యక్తులు దాడికి పాల్పడ్డారని చెప్పారు. ఈ ఘటనతో దేశం మొత్తం రెండో సారి ఏపీవైపు చూసింది. పిన్నెల్లిపై 10 సెక్షన్లు పెట్టి కేసు నమోదు చేస్తే రాష్ట్రం వదిలి పారిపోయాడు. ఎమ్మెల్యేగా పోటీ చేసిన వ్యక్తి భయపడి పారిపోయాడు.

కానీ సీఎస్ మాత్రం సెక్రటేరియట్ లో కూర్చున్నాడు. జవహర్ రెడ్డి నాయకత్వంలోనే యంత్రాంగం అంతా పని చేస్తోంది. ఈ ఘటనలన్నింటికీ జవహర్ రెడ్డే బాధ్యుడు. సీఎస్ తక్షణమే బాధ్యతల నుండి తప్పుకోవాలి. ప్రజాప్రాతినిధ్య చట్టం అమలు చేసి పిన్నెల్లిని అనర్హుడిగా చేర్చాలి. దేశంలో మరోసారి ఈవీఎం పగలగొట్టకుండా చర్యలు తీసుకోవాలి.

అంబటి, జోగి, ఇష్టానుసారంగా మాట్లాడుతున్నారు. అల్లర్లకు చంద్రబాబు, పురంధేశ్వరి, పవన్ కళ్యాణ్ కారణం అని సిగ్గు లేకుండా మాట్లాడారు. ఏపీలో ఏం జరుగుతోందని సీఈవోను అడిగే దుస్థితి ఏర్పడింది. సాక్షిలో పోస్టల్ బ్యాలెట్ ఓట్లపై తప్పుడు ప్రసారాలు చేస్తున్నారు.ప్రతి 500 పోస్టల్ బ్యాలెట్ ఓట్లు ఒక టేబుల్ పైనే లెక్కించేలా కలెక్టర్, డీఈవోలకు ఆదేశాలు జారీ చేయాలి" అని కోరారు.

దీపక్ రెడ్డి మాట్లాడుతూ.... "తాడిపత్రిలో ప్రతి 20 నిమిషాలకు ఒకసారి పెద్దారెడ్డి, ఆయన కొడుకు బూత్ లలోకి చొరబడి దాడులకు తెగబడ్డారు. 15 నుండి 18 ఘటనలను ఎన్నికల కమిషన్ దృష్టికి తెచ్చాము. సిట్ ద్వారా దర్యాప్తు చేస్తున్నామని చెప్తున్నారు...91 మందిని అరెస్టు చేస్తే అందులో 51 మంది టీడీపీ వారే ఉన్నారు. సిట్ వచ్చి వెళ్లిన తర్వాత 307 సెక్షన్ కింద కేసులు నమోదు చేశారు. నేను ఘటనలో లేకపోయినా నన్ను, జేసీ పవన్ రెడ్డిని చేర్చారు.

కౌంటింగ్ రోజును ఎవర్నీ లేకుండా చేయాలని చూస్తున్నారు. సక్రమంగా కౌంటింగ్ జరిగేలా సీఈసీ చర్యలు తీసుకోవాలి. తాడిపత్రికి సంబంధించి ఆధారాలతో సహా సీఈసీకి ఇచ్చాం. అరాచకాల్లో బీహార్ కూడా వెనకబడింది. పక్క జిల్లాకు చెందిన డీఎస్పీ చైతన్య ఎస్పీ అనుమతి లేకుండా వచ్చి అర్ధరాత్రి పూట దాడులకు పాల్పడ్డారు.

దాడులకు సంబంధించి సిట్ అధికారులు కనీసం సంప్రదించలేదు. అక్రమ కేసులు పెట్టిన అధికారులను తక్షణమే సస్పెండ్ చేయాలి. కౌంటింగ్ రోజున మాకు కౌంటింగ్ కేంద్రాల్లో ఉండేలా చర్యలు తీసుకోవాలి." అని డిమాండ్ చేశారు.

## పిన్నెల్లిని పట్టుకోలేరా?.. హవ్వ! వీళ్లేం పోలీసులు?

(మొదటిపేజీ తరువాయి..)

ఆ మేరకు పోలీసుల నిర్లక్ష్యంపై సోషల్‌మీడియా వేదికగా విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.

అర్ధరాత్రివరకూ అందిన సమాచారం ప్రకారం.. పిన్నెల్లిని అరెస్టు చేశారన్న పుకార్లు తప్ప, అధికార ప్రకటన వెలువడనే లేదు. ఆయన తన గన్‌మెన్, డ్రైవర్‌ను విడిచిపెట్టి, ఒక ఫ్యాక్టరీ గెస్టుహౌస్‌లో తలదాచుకున్నాడని, హైదరాబాద్‌లో పిన్నెల్లి.. వైసీపీకి అనుబంధ మీడియాగా వ్యవహరిస్తున్న ఒక పెద్ద చానెల్ వాహనంలోనే స్వేచ్ఛగా తిరిగారని, అందుకు అందులో పనిచేసే ఒక సీనియర్ జర్నలిస్టు సహకరించారన్న వార్తలు సోషల్‌మీడియాలో హల్‌చల్ చేశాయి. తర్వాత నేపాల్, లేదా దుబాయ్ పారిపోయేందుకు పిన్నెల్లి చేసుకున్న ఏర్పాట్లను, ఆయనే భయంతో రద్దు చేసుకున్నారన్న వార్తలు వెలువడ్డాయి. ఇప్పుడు పిన్నెల్లి ఎక్కడున్నారన్నది భేతాళ ప్రశ్న.

మరోవైపు పిన్నెల్లి దాదాగిరిపై సీఈసీ కన్నెర్ర చేసింది. ఆయనపై 10 కేసులు నమోదుచేసి, లుకౌట్ నోటీసు జారీ చేసింది. ఇది సిగ్గుమాలిన చర్యగా అభివర్ణించడం అటు పోలీసు శాఖకు, ఇటు సీఈఓ పనితీరుపై చెంపపెట్టు. సూటిగా చెప్పాలంటే ఇది ఏపీ అధికార వ్యవస్థకే సిగ్గుచేటు. నిజానికి ఘటన జరిగిన రోజు ఈవీఎం పగలకొట్టారని పోలింగ్ ఆఫీసర్ ఎందుకు ఫిర్యాదు చేయలేదు?

గ్రామంలోనే ఉండే వీఆర్ఓ గుర్తు తెలియని వ్యక్తులపై ఫిర్యాదు ఇవ్వడమే వింత. పోలింగ్‌బూత్ సిబ్బంది నుంచి వివరాలు తీసుకుని, వీఆర్ఓ నివేదిక ఎందుకు ఇవ్వలేదు? ఇప్పటిదాకా అక్కడ భద్రతకు బాధ్యత వహించిన పోలీసులు, వారిని పర్యవేక్షించే పోలీసు ఉన్నతాధికారులపై ఎందుకు చర్యలు తీసుకోలేదు?

పిన్నెల్లి ఈవీఎంను పగలకొట్టారని సంబంధిత పోలీసు అధికారి డీఎస్పీ, జిల్లా ఎస్పీకి నివేదిక ఎందుకు ఇవ్వలేదు? విచారణకు వెళ్లిన సిట్ అధికారులు ఈ దౌర్జన్యాన్ని ఎందుకు గుర్తించలేదు? చెదురుమదురు సంఘటనలు మినహా పోలింగ్ ప్రశాంతంగా జరిగిందని చెప్పిన సీఈఓ ముఖేష్‌కుమార్, మాచర్ల ఘటన గురించి మీడియాకు అదేరోజు ఎందుకు చెప్పలేదు? అంటే అప్పటికి ఆ సమాచారం ఆయనకు తెలియదా? మీడి యాలో వచ్చిన తర్వాతనే మేల్కొన్నారంటే, అప్పటివరకూ పోలీసులు-ఈసీ నిద్రపోయినట్లే కదా? అని నెటిజన్లు సోషల్‌మీడియాలో ప్రశ్నల వర్షం కురిపిస్తున్నారు.

నిజానికి నిందితులను పట్టుకోవటం పోలీసులకు పెద్ద పనికాదు. కానీ చిత్తశుద్ధి ఉండాలంతే! అదిలేకనే పిన్నెల్లి దర్జాగా రాష్ట్రం విడిచిపోయినట్లు కనిపిస్తోంది. పోలీసులు అనుకుంటే పిన్నెల్లి గన్‌మెన్‌ను విచారిస్తే,ఆయన కదలికలు తెలిసిపోయేవి. అదికాదంటే పిన్నెల్లి సెల్‌ఫోన్‌ను ట్రాక్ చేయవచ్చు. అది కూడా చేయలేదు.


సహజంగా ఎవరైనా నిందితుడు పారిపోతే, వారి కుటుంబసభ్యులను పోలీసుస్టేషన్లకు తీసుకువచ్చి వేధించే పోలీసులు.. పిన్నెల్లి విషయంలో ఆ పని ఎందుకు చేయలేదన్న ప్రశ్నలు వినిపిస్తున్నాయి. వైసీపీ ప్రత్యర్థుల ఫోన్లపై నిఘా వేసేంత శ్రద్ధ, పిన్నెల్లి ఎక్కడున్నారో తెలుసుకుంటే ఆయన ఎప్పుడో అరెస్టయ్యేవాడని మాజీ ఐపిఎస్ అధికారి ఒకరు వ్యాఖ్యానించారు.

'ఈ ఘటనలో అందరి వైఫల్యం ఉంది. సీఎస్ కూడా పట్టించుకోలేదు. డీజీపీ కూడా సీరియస్‌గా తీసుకోలేదు. పిన్నెల్లి ఫోన్ ట్రాక్ చేసి ఎక్కడున్నారో పట్టుకోవాలన్న పట్టుదల అటు ఇంటలిజన్స్ చీఫ్‌లో కూడా కనిపించలేదు. హైదరాబాద్‌లో పిన్నెల్లి స్వేచ్ఛగా తిరుగుతున్నారని మీడియాలో వస్తున్నా, అక్కడ ఆయనకు సహకరిస్తున్న వారెవరో కనిపెట్టడంలో పోలీసులు విఫలమయ్యారని' ఆ మాజీ ఐపిఎస్ అధికారి వ్యాఖ్యానించారు.

గతంలో సీఎం జగన్‌కు వ్యతిరేకంగా వ్యాఖ్యలు చేసిన ఎంపీ రఘురామకృష్ణంరాజును.. హైదరాబాద్ నుంచి అర్ధరాత్రి తెచ్చిన పోలీసులు, ఇప్పుడు అదే హైదరాబాద్‌లో ఉన్న పిన్నెల్లిని ఎందుకు అరెస్టు చేయలేకపోయారన్న ప్రశ్నలు వినిపిస్తున్నాయి. జగన్‌పై కామెంట్లు పెట్టే వారిని ఎక్కడున్నా తెచ్చి అరెస్టు చేసే పోలీసులు, ఈవీఎంను పగలకొట్టిన పిన్నెల్లిని కూడా, అంతే అత్యుత్సాహంతో ఎందుకు అరెస్టు చేయలేదని సోషల్‌మీడియాలో నెటిజన్లు నిలదీస్తున్నారు.

కాగా డీజీపీ, ఇంటలిజన్స్‌చీఫ్, కొందరు ఎస్పీలు, ఇంకొందరు కలెక్టర్లను మార్చినప్పటికీ.. అధికార యంత్రాంగం అంతా అధికార పార్టీకే సాగలబడిందన్నది పోలింగ్ అనంతర ఘటనలు స్పష్టం చేస్తున్నాయి. "అసలు సీఎస్ జవహర్‌రెడ్డి దీనికి బాధ్యత వహించాలి. ఆయనను మార్చనందుకే ఈ ఘటనలు జరుగుతున్నాయి. ఆయన అండ లేకపోతే ఇలాంటి సంఘటనలు జరిగేవా? ఇప్పటి డీజీపీ కూడా మెతకవైఖరి అవలంబిస్తున్నారు. ఈ మొత్తం పరిణామాలకు సీఎస్-డీజీపీ-సీఈఓ బాధ్యత వహించాల"ని మాజీ మంత్రి దేవినేని ఉమా మహేశ్వరరావు డిమాండ్‌చేశారు.





## ఇంగ్లండ్‌లో వదిలేసిన విద్యా విధానం మనకేల సారూ?

- మనది అమెరికా, ఆస్ట్రేలియా కాదు మాస్టారూ?
- ముందు స్కూళ్ల చక్కదనం సరిదిద్దండి
- ప్రవీణ్ ప్రకాష్‌కు ఉపాధ్యాయుల బహిరంగలేఖ

ఇప్పుడు విద్యాశాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ ప్రవీణ్ ప్రకాష్ పేరు చెబితే చాలు. టీచర్లు హడలిపోతున్నారు. ఎప్పుడు వస్తారో ఆయనకే తెలియదు. ఏం చేస్తారో ఆయనే తెలియదు. ఏం మాట్లాడతారో అంతకంటే తెలియదు. ఎంతమందికి మెమో లిస్తారో అస్సలు తెలియదు.

అలాంటి అధికారి ఇటీవలి కాలంలో చెబుతున్న.. ఎప్పుడో ఎత్తిపోయిన ఇంగ్లండ్, అమెరికా, ఆస్ట్రేలియా విద్యావిధానం గురించి ఉపన్యాసాలివ్వడం నగుబాటు పాలు చేస్తోంది. దానిపై ఉపాధ్యాయులు ఆయనకు ఒక బహిరంగ లేఖ సంధించారు. 'టీచర్లకే టీచరనుకుంటున్న' ప్రవీణ్ ప్రకాష్‌కు ఓ ఉపాధ్యాయుడు సంధించిన లేఖాస్త్రం ఇది.

**ప్రిన్సిపల్ సెక్రటరీ ప్రవీణ్ ప్రకాష్‌కి బహిరంగ లేఖ:**

అయ్యా!

ఈ రోజు ది.21/ 05/2024 న తమరు ఇచ్చిన ఉపన్యాసం ' ఆంధ్రప్రదేశ్ లోని పాఠశాల విద్యావ్యవస్థ 'పతనానికి మూల కారణమయిన ఏ ఒక్క అంశాన్ని కూడా ప్రస్తావించకుండా ముగించారు.

సుమారు 28 నిమిషాలు సాగిన మీ ఉపన్యాసంలో రెండు అంశాలు ముఖ్యంగా ప్రస్తావించారు.

1. పదవ తరగతి ఫలితాలు , ఇందులో ప్రభుత్వ - ప్రైవేట్ పాఠశాలల మధ్య ఉన్న సగటు మార్కుల వ్యత్యాసం .

2. సంవత్సరానికి రెండు సార్లు ' టీచర్స్ ' విద్యార్థుల ఇళ్లకు వెళ్లి వారి తల్లిదండ్రులతో సంభాషించడం .

మీరు మీ ఉపన్యాసం లో ప్రభుత్వ బడుల పనితీరు గురించి ఆత్మ విమర్శ (introspection) చేసుకోవడానికి పది పబ్లిక్ పరీక్షల మార్కుల గణాంకాలను ప్రాతిపదికగా తీసుకుంటున్నాను అని చెప్పారు. పబ్లిక్ పరీక్షల మార్కులను మాత్రమే ఆధారంగా తీసుకొని ' పాఠశాలల పనితీరును నిర్ణయించడం 'అనే విధానాన్ని ఇంగ్లాండ్‌లో 1880లలోనే వదిలేశారు.

దానికి రెండు ప్రధాన కారణాలు. ఒకటి ఆ విధానం వలన పరీక్షలలో విశృంఖలమైన కాపీయింగ్‌కు దారితీయడం, మరియు విద్యార్థుల యొక్క సమగ్రాభివృద్ధిని పరిశీలించడానికి పబ్లిక్ పరీక్షలలో మార్కులు ఒక్కటే కొలమానం కాదని నిర్ణయించారు. 1880లలో ఇంగ్లాండ్‌లో వదిలేసిన విధానాన్ని, సుమారు 140 సం రాల తర్వాత కూడా (అనగా 2024లో) మన ప్రభుత్వం దానినే శిరోధార్యంగా భావిస్తుంది.

**ఆంధ్రలో పబ్లిక్ పరీక్షలలో అవకతవకలు :**

మన రాష్ట్రంలో పది పబ్లిక్ పరీక్షలలో ఇచ్చిన ప్రశ్నా పత్రాలు, విద్యార్థుల యొక్క అభ్యసనా స్థాయిలను ( Learning standards) పరీక్షించేవిగా కాకుండా, అవి అత్యంత నాసిరకంగా 6 - 7 వ తరగతుల స్థాయిలలో కూడా లేవు.

పరీక్షల నిర్వహణ అయితే అత్యంత హాస్యాస్పదం . పరీక్షా గదులలో ఉపాధ్యాయులు ... విద్యార్థులు చేత సమిష్టిగా పరీక్షలు రాయించడం సిగ్గు చేటు!

జవాబు పత్రాల మూల్యాంకనం ఒక ప్రహసనం . చేతులకు ఎముకలేదన్నట్లుగా మార్కులు వేశారు, మరియు ' ప్రిన్సిపుల్స్ ఆఫ్ వాల్యుయేషన్ 'లు చాలా అసంబద్ధంగా ఉన్నాయి. ఇంగ్లీష్‌లో ఎన్ని స్పెల్లింగ్ తప్పులు పోయినా మార్కులు (కనీసం తప్పుకి 1/8వ మార్కు కూడా) తగ్గించడానికి వీలులేదు. అటువంటి నాసిరకమైన నిబంధనలు పెట్టి ... విద్యాశాఖ సమాజాన్ని, తల్లిదండ్రులను మోసం చేస్తుంది !!

ఇంతటి అవకతవకలు ఉన్న 10 వ తరగతి పబ్లిక్ పరీక్షల మార్కులను ఆధారంగా చేసుకొని బడుల పనితీరు , విద్యార్థుల చదువులలో నాణ్యతను పరీక్షించడం ' అన్యాయమైన అసంబద్ధమైన అనాలోచితచర్య ' .

2. సంవత్సరానికి రెండు సార్లు ' టీచర్స్ ' విద్యార్థుల ఇళ్లకు వెళ్లి వారి తల్లిదండ్రులతో మాట్లాడటం :

మీరు చెప్పిన అమెరికా , ఆస్ట్రేలియా దేశాలలో ప్రభుత్వ బడులలో జవాబుదారీతనం ఉంది. ప్రతీ నెలా బడిలో స్కూల్ ఇన్స్పెక్షన్ జరుగుతుంది. తరగతి గదిలో పాఠాలు ఎలా చెప్తున్నారో స్కూల్ ఇన్స్పెక్టర్ తరగతి గదిలో ఒక పీరియడ్ అంతా కూర్చొని పాఠాలు విని ... ఇన్స్పెక్షన్ రిపోర్ట్ వ్రాస్తారు. అక్కడ పరీక్షలలో కాపీయింగ్ ఉండదు. అధిక మార్కులు వేయడం జరగదు ( వ్రాసినా వ్రాయకపోయినా మార్కులు వేయడం ఉండదు ) .... Inflation of marks కూడా అత్యంత అరుదు.

కావున తల్లిదండ్రులకు , సమాజానికి విద్యార్థుల యొక్క విద్యాసామర్థ్య వాస్తవాలు తెలుసు. అటువంటి స్థితిలో విద్యార్థులు , వారి కుటుంబ సామాజిక , ఆర్థిక , సాంస్కృతిక పరిస్థితులను అవగాహన చేసుకోవడానికి, ఉపాధ్యాయులు విద్యార్థుల ఇళ్లకు వెళ్లడం ( హోమ్ విజిట్స్ ) కొంత మేర సహాయపడుతుంది.

కానీ మనదగ్గర బడులలో evaluation ఎన్నో లోపాలతో కూడుకున్నది. మరియు స్కూల్ అకడమిక్ ఇన్స్పెక్షన్ లు అనేవి లేవు.

ఉదాహరణకి రాష్ట్రంలో ఎన్నో సార్లు స్కూల్స్ పర్యటించిన మీరు ... ఒక్క క్లాస్ లో కూడా ఆసాంతం కూర్చొని ఉపాధ్యాయుడు పాఠాలు ఎలా చెప్తున్నారు అని పరిశీలించలేదు.

టీచర్లు హోమ్ విజిట్స్ చేయడం అనేది కొత్త విధానం కాదు. పది పరీక్షలకు 2 నెలల ముందు ఉపాధ్యాయులు రాత్రి సమయంలో విద్యార్థుల ఇళ్లకు వెళ్లి వారు చదువుతున్నారో లేదో అని పరిశీలించి , వారికి సందేహాలు ఉంటే తీర్చడం అనే విధానం చాలా జిల్లాలలో గడచిన 10 సంవత్సరాలలో వివిధ DEOలు అమలు జరిపారు. అయినా అది పెద్దగా ఫలితాలను ఇవ్వలేదు... కారణం evaluation పారదర్శకంగా లేని విద్యా వ్యవస్థ బాగుపడినట్లు చరిత్రలో లేదు... ఇకముందు జరగదు కూడా !! 'చివరిగా ఒక విషయం మీరు ప్రైవేట్ బడులలో ఫలితాలు బాగున్నాయి అని చెప్పారు. అలా తీసుకున్నా కూడా .... అక్కడ టీచర్లు విద్యార్థుల ఇళ్లకు వెళ్లి హోమ్ విజిట్స్ చేయడం వలన మెరుగైన ఫలితాలు రావడం లేదు. ప్రైవేట్ బడులలో ఉపాధ్యాయులు పిల్లల ఇళ్లకు వెళ్ళే ' హోమ్ విజిట్స్ ' అనే విధానమే లేదు. అయినా ఫలితాలు ఎలా వచ్చాయి?

మన రాష్ట్రంలో ప్రైవేట్ బడుల పై తల్లిదండ్రులకు నమ్మకం ఉండటానికి , అమెరికాలో ప్రభుత్వ బడులను తల్లిదండ్రులు నమ్మడానికి అత్యంత ప్రధాన కారణం ' జవాబుదారీతనం ' . అటువంటి కీలకమైన సంస్కరణల గురించి మాట్లాడకుండా ... హోమ్ విజిట్స్ చేస్తే పిల్లల చదువు లో మార్పు వస్తుంది అని చెప్పడం ... తల్లిదండ్రులను , పౌర సమాజాన్ని , రాజకీయ పార్టీలను తప్పు దోవ పట్టించడమే.

ఇట్లు ,

- డాక్టర్ గుంటుపల్లి శ్రీనివాస్

జనం గుండె చప్పుడు

# మహానాడు

www.mahanaadu.com

డిజిటల్ న్యూస్ పేపర్ || గురువారం 23, మే 2024

# బాబును ఓడించడం వైసిపి తరంకాదు

- ఎనిమిదవ సారి గెలుపు ఖాయం
- సిఎం పదవి చేపట్టడం తథ్యం
- టిడిపి రాష్ట్ర అధికార ప్రతినిధి ఎన్ బి సుధాకర్ రెడ్డి ధీమా



**చిత్తూరు, మే 22,మహానాడు**

కుప్పంలో చంద్రబాబును ఓడించడం వైసిపి నేతల తరం కాదని టిడిపి రాష్ట్ర అధికార ప్రతినిధి డాక్టర్ ఎన్ బి సుధాకర్ రెడ్డి సవాలు విసిరారు. ఆ మేరకు ఆయన చిత్తూరులో మీడియాకు వీడియో విడుదల చేసారు. కొంత మంది చంద్రబాబు ఓడిపోతారు అంటూ గ్లోబెల్ ప్రచారం చేసి సునకానందం పొందుతున్నారని ఎద్దేవా చేశారు. ఏడు సార్లు వరుసగా గెలిచిన బాబు ఎనిమిదవ సారి గెలిచి రికార్డు నెల కొల్పుతారని చెప్పారు. తిరిగి సిఎం పదవి చేపట్టి రాష్ట్రంలో స్వర్ణ సృష్టితారని జోస్యం చెప్పారు.

ఆయన రాజకీయ ట్రాక్ రికార్డు చూస్తే ఇది అర్థం అవుతుందని వివరించారు. చంద్రబాబు 1989లో తొలి సారిగా కుప్పం నుంచి టిడిపి అభ్యర్థిగా పోటీ చేసి 6,918 ఓట్ల మెజారిటీ సాధించారని తెలిపారు. 1994 ఎన్నికల్లో 56,888 ఓట్ల మెజారిటీ తెచ్చుకున్నారని అన్నారు. అలాగే 1999 లో 65,687 ఓట్లు, 2004లో 59,588 ఓట్లు, 2009 లో 46,066 ఓట్లు,2014 లో 47,121 ఓట్లు, 2019లో 30722 ఓట్ల మెజారిటీ సాధించారని తెలిపారు.

స్థానిక సంస్థల ఎన్నికల్లో వైసిపి వారు పోలీసులను అడ్డు పెట్టుకొని అక్రమాలకు పాల్పడి మెజారిటీ స్థానాలు తెచ్చుకున్నారని విమర్శించారు. అప్పటి వాపును చూసి వైసిపి నేతలు బలుపుని భ్రమ పడుతున్నారని హేళన చేశారు. రాష్ట్రంలో టిడిపి అత్యధిక మెజారిటీ సాధించి అధికారం చేపడుతుందని విశ్వాసం వ్యక్తం చేశారు. ఉమ్మడి చిత్తూరు జిల్లాలో మెజారిటీ స్థానాలు వస్తాయని సుధాకర్ రెడ్డి చెప్పారు.



## మాచర్ల ఎమ్మెల్యే పిన్నెల్లిని

# మహా మంచోడన్న జగన్

- సోషల్‌మీడియాలో వైరల్ అవుతున్న జగన్ కితాబు వీడియో
- ఇలాంటి మంచోడేనా ఈవీఎం పగులకొట్టిందంటూ సోషల్‌మీడియాలో చతుర్లాడుతున్న నెటిజన్లు

**(మార్తి సుబ్రహ్మణ్యం)**

"మాచర్ల నుంచి పోటీ చేస్తున్న పిన్నెల్లి రామకృష్ణారెడ్డి నాకు మంచి స్నేహితుడు. చాలా మంచివాడు. రామకృష్ణారెడ్డిని గెలిపించండి. మీ అందరికీ ఒకమాట చెబుతున్నా. ఇంకా పైస్థానానికి తీసుకువెళతా"నని హామీ ఇచ్చిన, ఏపీ సీఎం–వైసీపీ అధినేత జగన్ పాత వీడియో ఇప్పుడు వైసీపీ దుంపతెంచుతోంది.

పోలింగ్‌బూత్‌లోకి చొరబడి, అక్కడి ఈవీఎంను నేలకేసికొట్టిన మాచర్ల వైసీపీ ఎమ్మెల్యే పిన్నెల్లిపై, ఇప్పుడు లుక్‌అవుట్ నోటీసు జారీ అయింది. ఈసీ ఆదేశాల మేరకు ఆయనపై ఐపీసీ 448, పిపిడిఏ చట్టంలోని సెక్షన్ 3, ఐపిసీ 427, రెడ్‌విత్ 24 కింత 10 కేసులు నమోదు చేశారు. పిన్నెల్లి చర్యను సిగ్గుమాలినతనంగా ఈసీ పేర్కొందని సీఈఓ ముఖేష్ వెల్లడించారు. అంటే ఆ లెక్కన పిన్నెల్లికి దాదాపు 7 ఏళ్ల శిక్షతో పాటు, జీవితకాలం ఎన్నికల్లో పోటీ చేసే అవకాశం ఉండదన్నమాట.

ప్రస్తుతం పిన్నెల్లి, ఆయన సోదరుడు తెలంగాణలో తలదాచుకున్నారు. గన్‌మెన్–డ్రైవర్లను మాత్రమే అరెస్టు చేశారు. సంగారెడ్డి సమీపంలోని బాత్రూమ్ షింకులు, కంవర్డులు తయారుచేసే కంపెనీకి చెందిన గెస్టుహౌస్‌లో ఉండగా, పోలీసులు ఆయనను అరెస్టు చేసినట్లు వార్తలొచ్చాయి. కానీ దానిని ఇప్పటిదాకా ఎవరూ ఖరారు చేయలేదు. కానీ నేపాల్ వెళ్లే ఆలోచనలో ఉన్న పిన్నెల్లికి ..హైదరాబాద్‌లోని ఒక ప్రముఖ చానెల్ సీనియర్ రిపోర్టరు తన చానెల్ కారులోనే, రక్షణ కల్పిస్తున్నారన్న వార్తలు సోషల్‌మీడియాలో గుప్పుమంటున్నాయి.

పిన్నెల్లికి అత్యంత సన్నిహితుడైన సదరు రిపోర్టరు.. మాచర్ల వచ్చినప్పుడు ఆయన గెస్టుహౌసులోనే సేదదీరేవాడని, పిన్నెల్లికి అనుకూలంగా ఉండని ఒక స్టాఫ్ రిపోర్టన్‌ను ఆ టీవీ నుంచి తొలగించారని గుంటూరు జర్నలిస్టు వర్గాల్లో చర్చ జరుగుతోంది. వైసీపీకి అనుబంధంగా ఉండే ఆ టీవీ చానెల్



అధిపతికి.. సదరు సీనియర్ రిపోర్టరు అత్యంత సన్నిహితుడు కావడంతో, మాచర్ల ఎమ్మెల్యే ఆ టీవీ చానెల్‌కు చెందిన వాహనంలోనే హైదరాబాద్‌లో స్వేచ్ఛగా తిరుగుతున్నారంటూ సోషల్‌మీడియాలో కథనాలు జోరందుకున్నాయి. అందులో నిజం ఎంతో పోలీసుల విచారణలో తేలాల్సిఉంది.

ఇక 'మాచర్ల ఎమ్మెల్యే చాలా మంచివాడ'ంటూ సీఎం జగనన్న చేసిన ప్రసంగ వీడియోను అడ్డుపెట్టుకుని.. సోషల్‌మీడియా సైనికులు జగనన్నను తెగ చతుర్లాడుతున్నారు. పిన్నెల్లి అన్న చాలా మంచోడు. పాపం సంపాదన కూడా అంతంతమాత్రమే. ఆయనను గెలిపిస్తే ఇంకా పైకి తీసుకువెళతానన్న జగనన్న సర్టిఫికెట్ ఇచ్చింది ఈయనకేనా అని కొందరు... మంచోడు మంచోడంటే మంచమెక్కి ఒంటేలు పోసినట్లుంది జగన్ పిన్నెల్లికి ఇచ్చిన మంచితనం సర్టిఫికెట్ అని ఇంకొందరు.. ఈవీఎం పగలకొట్టిన ఈ మంచోడికి ఇంకో మంచోడు భలే సర్టిఫికెట్ ఇచ్చాడులే అని మరికొందరు..

సోషల్‌మీడియాలో తెగ చతుర్లాడుతుంటే, వైసీపీ భక్తశిఖామణులకు తలకొట్టేసినంత పనవుతోందట.

# జూన్ 1 నుంచి ట్రాఫిక్ బాదుడు

**అమరావతి:**

ప్రభుత్వ ప్రాంతీయ రవాణా కార్యాలయం (RTO) జూన్ 1, 2024 నుండి కొత్త వాహన నిబంధనలను జారీ చేయబోతోంది. కొత్త నిబంధనల ప్రకారం 18 ఏళ్లలోపు వారికి అతివేగంతో రూ.25,000 జరిమానా విధించవచ్చు.

వేగంగా వాహనం నడిపితే 1000 నుంచి 2000 రూపాయల వరకు జరిమానా చెల్లించాల్సి ఉంటుంది.మైనర్ వాహనం నడిపితే రూ.25,000 వరకు జరిమానా చెల్లించాల్సి ఉంటుంది. లైసెన్స్ లేకుండా వాహనం నడిపితే రూ.500 జరిమానా చెల్లించాల్సి ఉంటుంది.

హెల్మెట్ ధరించకుంటే రూ.100, సీటు బెల్ట్ పెట్టుకోకుంటే రూ.100 జరిమానా. మీరు 18 సంవత్సరాల కంటే తక్కువ వయస్సు ఉన్నట్లయితే, మీ లైసెన్స్ రద్దు చేయబడుతుంది మరియు మీరు 25 సంవత్సరాల వరకు కొత్త లైసెన్స్ పొందలేరు.






## 3 కరెన్సీ నోట్ల నంబర్లే

# 'టోకెన్'గా హవాలా?

- లిక్కర్ కేసు అనుబంధ చార్జిషీట్‌లో ఈడీ
- మరో నలుగురి ప్రమేయంపై వాదనలు

**న్యూఢిల్లీ, మహానాడు:**

ఢిల్లీ మద్యం కుంభకోణం కేసులో బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవితతో పాటు మరో నలుగురి ప్రమేయంపై ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ దాఖలు చేసిన అనుబంధ ఛార్జిషీట్‌ను పరిగణలోకి తీసుకోవాలా? లేదా? అనే అంశంపై తీర్పును ఢిల్లీ రౌస్ అవెన్యూ కోర్టు ఈ నెల 29కి రిజర్వ్ చేసింది.

కవితతో పాటు ఆమ్ ఆద్మీ పార్టీ తరపున గోవాలో ప్రచారం నిర్వహించిన ముగ్గురు ఉద్యోగులు (చారియట్ ప్రొడక్షన్స్ మీడియా ప్రైవేట్ లిమిటెడ్) దామోదర్ శర్మ, ప్రిన్స్ కుమార్, చరణ్‌ప్రీత్ సింగ్, ఇండియా ఎహెడ్ న్యూస్ ఛానల్ మాజీ ఉద్యోగి అరవింద్ సింగ్‌పై అభియోగాలు మోపుతూ ఈడీ ఈ నెల 10న సుమారు 200 పేజీలతో అనుబంధ ఛార్జిషీట్ దాఖలు చేసింది. దానిని పరిగణనలోకి తీసుకునే అంశంపై మంగళవారం విచారణ జరిగింది. కవితతో పాటు మిగిలిన నలుగురి ప్రమేయంపై ఈడీ బలమైన వాదనలు వినిపించింది.

కాల్ డేటాతో పాటు కాల్ రికార్డులను కూడా సేకరించామని పేర్కొంది. హవాలా రూపంలో డబ్బులు మళ్లించేందుకు కరెన్సీ నోట్ల సీరియల్ నంబర్లను టోకెన్‌గా వాడారని ఈడీ ఆరోపించింది. ప్రిన్స్ కుమార్ చారియట్ మీడియా సంస్థలో ఉద్యోగిగా పనిచేశారు. రూ.100 కోట్ల అక్రమ మళ్లింపులో ఆయన పాత్ర స్పష్టంగా ఉంది. హవాలా ఆపరేటర్ కాంతికుమార్ ద్వారా మూడు దశల్లో రూ.16 లక్షలు ప్రిన్స్ కుమార్‌కు అందాయి.

అందులో మూడు కరెన్సీ నోట్ల సీరియల్ నంబర్లను టోకెన్ నంబర్‌గా ఉపయోగించి హవాలా మార్గంలో డబ్బులు తీసుకున్నారు. మరో నిందితుడు అరవింద్ సింగ్ గోవాకు డబ్బులు మళ్లించడంలో కీలకంగా వ్యవహరించాడు. ఇలా అందరి పాత్రపై బలమైన సాక్ష్యాలు సేకరించామ'ంటూ ఈడీ తరపున పబ్లిక్ ప్రాసిక్యూటర్ ఎన్‌కే మట్ట, న్యాయవాది జోహెబ్ హుస్సేన్ కోర్టు ముందు వాదనలు వినిపించారు. వాదనలు విన్న న్యాయమూర్తి కావేరి బవేజా తీర్పును వాయిదా వేశారు.

# సైలెంట్ ఓటింగ్

## - జగన్ అంటే అభిమానం కన్నా భయం ఎక్కువ

గత ఎన్నికల్లో సైలెంట్ ఓటింగ్ తక్కువ. తాము ఎవరికి ఓటు వేస్తాం అనేది ప్రీ పోల్ సర్వే ఎవరికి ఓటు వేశాం అని చెప్పేది పోస్ట్ పోల్ సర్వే. పోలింగ్ ముందు ప్రభుత్వానికి వ్యతిరేకంగా ఎందుకు అనో ఇరు పార్టీలు ఇచ్చే డబ్బు కోసమో కొంత సైలెంట్ అవుతుంటారు. పోలింగ్ తర్వాత ఓపెన్ అవుతుంటారు.

ఈ ఎన్నికల్లో ఎపుడూ లేని విధంగా వివిధ సర్వే సంస్థలు సైలెంట్ ఓటింగ్ ఎక్కువగా ఉంది అని చెబుతున్నాయి. గత ఎన్నికల్లో 50% ఉంటే ఈ ఎన్నికల్లో 85% ఉంది అని సర్వే సంస్థల లెక్కలు. ఈ సైలెంట్ ఓటింగ్ ఎటు అనే అంశం చూస్తే భయం ప్రధాన కారణం అనుకోవచ్చు. జగన్ ఇచ్చే డబ్బు ద్వారా లబ్ది పొందాం వేస్తాం అని చెప్పడానికి భయం అవసరం లేదు. కానీ జగన్ అంటే అభిమానం కన్నా భయం ఎక్కువ వర్గాల్లో ఉంది. కొన్ని వర్గాల్లో బానిసత్వం ఉంది. బానిసత్వం ఉన్నవారు నిర్భయంగా తమ అభిప్రాయం చెబుతారు.

జగన్ పాలన ప్రజావేదిక కూల్చివేత తో ప్రారంభమైంది. బాబు ఇంటిని కూలిస్తే దిక్కు లేదు ప్రాథమిక ఆధారాలు లేకుండా బాబుని అరెస్టు చేస్తే దిక్కు లేదు. ఎపుడూ లేని విధంగా న్యాయమూర్తులను కూడా వదల్లేదు వారిపైనే అనుచిత వ్యాఖ్యలు చేసి మాజోలికొస్తే మాకు ఎవరైనా అంతే అనే సందేశం పంపారు. సొంత చెల్లెలు జగన్ పై వ్యతిరేకంగా మాట్లాడితే వారి వ్యక్తిత్వ హననానికి పాల్పడ్డారు అంటే వారి వైఖరి ఏంటో అర్థం చేసుకోవచ్చు. వారి పరిస్థితే ఇలా ఉంటే మనం ఎంత అనే ఒక భయం జనంలో కలిగించారు. ఆ సంకేతం జనంలోకి పంపడంలో జగన్ & కో సూపర్ సక్సెస్.

బాబు హయాంలో ఉద్యమాలు జరిగినప్పుడు కూడా కేసులు పెట్టారు అలా అని ఒక హోదా కోసం అయినా రిజర్వేషన్లు కోసం అయినా ఉద్యమాలు ఆపలేదు. బాబు హయాంలో ఉద్యమాలు చేసిన ఉద్యమ నేతలు జగన్ హయాంలో ఉద్యమాలు చేసే పరిస్థితి లేదు. రాయలసీమ ఉద్యమ నేతల సంగతి సరేసరి. బాబు హయాంలో ఒక్క పద్మావతి మెడికల్ కాలేజీలో సీట్లు నాన్ లోకల్ వివాదం చేస్తే ఉద్యమం చేశారు.

ఇపుడు ప్రతి కొత్త మెడికల్ కాలేజీలో సగం సీట్లు పేదవారికి అందుబాటులో లేకుండా చేస్తే నోరెత్తేవారు లేరు. అన్నమయ్య ప్రాజెక్టు ఆనవాళ్లు లేకుండా కొట్టుకు పోయింది



ఫించా ప్రాజెక్టు మట్టి కట్ట కొట్టుకుపోయింది ఇది బాబు హయాంలో గనక జరిగి ఉంటే ఉద్యమ నేతలకు పూనకాలు వచ్చి ఉండేవి. బాబు హయాంలో గనక దళితుడిని చంపి డోర్ డెలివరీ చేస్తే దళిత నేతలు హోరెత్తించే వారు. బాబు హయాంలో రిజర్వేషన్లు కోసం పళ్ళెం గరిట పట్టిన ముద్రగడ జగన్ వచ్చాక రిజర్వేషన్లు ఎత్తేస్తే రాజకీయ సన్యాసం ప్రకటించారు. అన్నింటికీ కారణం నేతల్లో బానిసత్వం జనంలో భయం అయి ఉండాలి.

ఈ భయంతోనే సైలెంట్ ఓటింగ్ ఎక్కువగా ఉంది. ఇది ఖచ్చితంగా జగన్ సర్కార్ కి వ్యతిరేకంగా ఉంటుంది అని భావిస్తున్నా. సైలెంట్ ఓటింగ్ వయొలెంట్ గా ఉండొచ్చు జూన్ 4 ఊహించని రీతిలో బ్యాలెట్ బాక్సులు బద్దలు అవ్వొచ్చు అని నమ్ముతున్నా.

**- ప్రసాద్**

జనం గుండె చప్పుడు
మహానాడు
www.mahanaadu.com
డిజిటల్ న్యూస్ పేపర్ || సోమవారం 20, మే 2024



## ఇక 'టోలు' తీస్తారు!

- **జూన్ 2 నుంచి మోత మోగనున్న టోల్ గేట్ ఛార్జీలు**

న్యూఢిల్లీ, మహానాడు: జాతీయ రహదారుల ప్రాధికార సంస్థ టోల్‌ప్లాజాల వద్ద టోల్ రుసుములు జూన్ 2 నుంచి పెరగనున్నాయి. ఏటా ఏప్రిల్ 2న ఈ ఛార్జీల ను పెంచుతారు. అయితే ఎన్నికల దృష్ట్యా ఈ పెంపును వాయిదా వేయాలని ఎన్‌హెచ్‌ఏఐని ఎన్నికల సంఘం ఆదేశించింది.












# గుంటూరు చరిత్ర.. మామూలుగా ఉండదు!

**గుంటూరు అంటే మిరపకాయ బజ్జీలు, జిన్నా టవరు, గోలీ సోడా లేక శంకర్ విలాస్ మాత్రమేనా?**

**శతాబ్దాల చరిత్ర నా గుంటూరు ....**

**ధాన్యకటకం రాజధానిగా క్రీస్తు పూర్వం మూడవ శతాబ్దంలోనే విశాల సామ్రాజ్యాన్ని ఏలిన శాతవాహనుల చరిత్ర నా గుంటూరు. వీరికి కోటిలింగాల, జున్నూర్ అనే ప్రాంతాలలో కూడా రాజధానులు ఉండేవి.**

- కవిత్రయంలోని తిక్కన నడయాడిన చరిత్ర నా గుంటూరు.
- మాచర్ల చెన్నకేశవుడి ఆశీస్సులతో ?పకూడు సిద్ధాంతం ద్వారా సామాజిక న్యాయం కోసం నిలబడ్డ పల్నాటి బ్రహ్మనాయుడి చరిత్ర నా గుంటూరు.
- కృష్ణరాయలుకే కొఱుకుడు పడని కొండవీటి రెడ్డి రాజుల చరిత్ర నా గుంటూరు.
- అష్ట దిగ్గజాలకే తలమానికమైన రామకృష్ణ కవి నా గుంటూరు.
- 'కృష్ణం కలయసఖి సుందరం బాల కృష్ణం కలయసఖి సుందరం' అంటూ 'తరంగాలు' అందించిన నారాయణ దాసు నా గుంటూరు.
- అమరావతి కేంద్రంగా సుపరిపాలన అందించిన రాజా వాసిరెడ్డి వేంకటాద్రి నాయుడు చరిత్ర నా గుంటూరు.
- ముచుకుంద మహర్షి తపమాచరించిన గుత్తికొండ బిలం నా గుంటూరు.
- త్రేతాయుగంనాటిదని పేరు గాంచిన సీతానగరం నా గుంటూరు.
- శిబి చక్రవర్తి తన తొడను కోసి పావురాన్ని రక్షించిన క్షేత్రం కపోతేశ్వరాలయమున్న చేజెర్ల చరిత్ర నా గుంటూరు.
- అక్కరలో ఉన్నవారిని చేదుకునే కోటయ్య వెలసిన పుణ్య క్షేత్రం కోటప్పకొండ చరిత్ర నా గుంటూరు.
- పానకాల స్వామిగా వినుతికెక్కిన నృసింహ క్షేత్రం మంగళగిరి నా గుంటూరు.
- పంచారామాలలో ఒకటైన అమరావతి చరిత్ర నా గుంటూరు.
- వెయ్యి సంవత్సరాల చరిత్ర ఉన్న పాత గుంటూరు అగస్త్యేశ్వరాలయం నా గుంటూరు.
- ఇరవై నాలుగు అడుగుల ఆంజనేయుడు అండగా నిలబడిన పొన్నూరు నా గుంటూరు.
- పేరెన్నికగన్న భావనారాయణుడు కొలువైన బాపట్ల నా గుంటూరు.
- అనంతపద్మనాభుడు కొలువైన ఉండవల్లి గుహలు నా గుంటూరు.
- సుదూర తీరాలనుండి వచ్చే వలస పక్షులు సంరక్షణ కేంద్రం ఉప్పలపాడు నా గుంటూరు.
- ఆంగ్లో-ఫ్రెంచ్ యుద్ధం జరిగిన ప్రాంతం (నేటి హిందూ కాలేజ్ ఉన్న ప్రాంతం) నా గుంటూరు.
- 'నీరు పెట్టావా, నారు పోసావా, కోత కోసావా, కుప్ప నూర్చావా? ఎందుకు కట్టాలిరా శిస్తు?' అని బ్రిటీషు వారిని ఎదుర్కొని ముప్పై ఏళ్ళ ప్రాయంలోనే కన్నెఱ్ఱ చేసి ప్రాణత్యాగం చేసిన కన్నెగంటి హనుమంతు చరిత్ర నా గుంటూరు.
- సామాజిక ఆనాచారం వల్ల శివ దర్శనానికి నోచుకోని ఒక అభాగ్యుడి వేదనను 'గబ్బిలం' ద్వారా వినిపించిన మహా కవి జాషువా చరిత్ర నా గుంటూరు.
- కొప్పరపు కవుల చరిత్ర నా గుంటూరు.
- పువ్వులంటే ముచ్చట పడే మహిళల చేతనే కన్నీరు పెట్టించిన కరుణశ్రీ నా గుంటూరు.
- సంస్కృతాంధ్ర భాషల్లో అగ్రగణ్యులైన జమ్మలమడక మాధవరాయశర్మ, శ్రీ కృష్ణాచార్యుల చరిత్ర నా గుంటూరు.
- ప్రవచనాలకు నాంది పలికిన బ్రహ్మశ్రీ మల్లాది చంద్రశేఖర శాస్త్రి నా గుంటూరు.
- మహా కవులు, రచయితలు అయిన 'తెలుగులెంక' తుమ్మల సీతారామశాస్త్రి, సత్యం శంకరమంచి, మునిమాణిక్యం నరసింహారావు, కొడవటిగంటి కుటుంబరావు, చలం, కవిరాజు త్రిపురనేని రామస్వామి, రాయప్రోలు సుబ్బారావు, బలిజేపల్లి లక్ష్మీకాంతారావు, పండిత సత్యదేవ్, తత్వవేత్త, చిత్రకారుడు, ప్రముఖ రచయిత సంజీవ దేవ్, అధరాపురపు తేజోవతి, పాపినేని శివశంకర్, పెద్దిభొట్ల సుబ్బరామయ్య, ఓల్గా, దేవీప్రియ, శార్వరి వంటి వారిని కన్న నేల నా గుంటూరు.
- జ్ఞానపీఠ్ ఎవార్డు గ్రహీత రావూరి భరద్వాజను కన్న నేల నా గుంటూరు.
- వేయి వసంతాల మానవ జీవన యానం, చరిత్రకెక్కని స్వాతంత్ర్య సమరయోధుల గురించి వ్రాసి నాకు మార్గదర్శకం చేసిన మా నాన్న గారు స్వర్గీయ విఠల్ రావు గారు నా గుంటూరు చరిత్ర.
- మాంటిస్సోరి ఎడ్యుకేషన్‌కు నాంది పలికి ఈనాడు మహా వృక్షమైన శ్రీ వేంకటేశ్వర బాల కుటీర్, చేతన, ఉషోదయ, సంధ్యారాగం, రక్ష వంటి సంస్థల వ్యవస్థాపకులు మంగా దేవి గారు నా గుంటూరు.
- ఎమ్సెట్ లేని రోజుల్లో మెడికల్ ఎంట్రన్స్ కు కోచింగ్ ఇవ్వడంద్వారా తెలుగునేల అంతా చిరపరిచితమైన సింహం శ్రీ చతుర్వేదుల విశ్వనాధమ్ ఎలియాస్ సివియన్ ధన్ గుంటూరు.
- నాటక రంగంలో లబ్దప్రతిష్టులైన స్థానం నరసింహారావు, ఏ.వి. సుబ్బారావు, ఈలపాట రఘురామయ్య, కాళిదాసు కోటేశ్వరరావు, స్థానం వారి తరువాత స్త్రీ పాత్రలలో స్థానం సంపాదించిన బుర్రా సుబ్రహ్మణ్యశాస్త్రి, మాడభూషి వేంకట శేషాచారిలను అందించిన నేల నా గుంటూరు.



- శృంగేరి పీఠాధిపతి జగద్గురు శ్రీ శ్రీ శ్రీ భారతీ తీర్థ మహా సన్నిధానం నా గుంటూరు.
- కుర్తాళం పీఠాధిపతి శ్రీ శ్రీ శ్రీ సిద్ధేశ్వరానంద భారతి స్వామి నా గుంటూరు.
- క్రీస్తు పూర్వం రెండు వందల ఏళ్ళ నాడే అభ్రకాన్ని కనుగొన్న భౌతిక వాది, బౌద్ధుడు, రసాయనిక శాస్త్రాన్ని ఔపోసన పట్టిన నాగార్జునుడి చరిత్ర నా గుంటూరు.
- సూర్య మండలంలో హీలియమ్ గ్యాస్ ను కనుగొన్న చరిత్ర నా గుంటూరు.
- ప్రపంచ ప్రఖ్యాతి గాంచిన కోహినూరు వజ్రానికి పుట్టినిల్లు నా గుంటూరు.
- బుఱ్ఱకథా పితామహుడు నాజర్ నా గుంటూరు.
- బౌద్ధ భిక్షువులకు ఆలవాలమైన భట్టిప్రోలు చరిత్ర నా గుంటూరు.
- బ్రహ్మదేవునికి ఉన్న రెండే రెండు దేవాలయాల్లో ఒకటైన చేబ్రోలు నా గుంటూరు.
- చేత వెన్న ముద్ద తో దర్శనమిచ్చే ప్రపంచంలోని ఏకైక శ్రీ కృష్ణ దేవాలయం ఉన్న సొలస గ్రామం నా గుంటూరు.
- బ్రిటీషు వారి తుపాకులకు ఎదురొడ్డి నిల్చిన ఆంధ్రకేసరి పుట్టినిల్లు అలనాటి నా అవిభాజ్య గుంటూరు.
- కోట్ల విలువైన ఆస్థిని స్వాతంత్ర్యం కోసం దేశానికి ఇచ్చివేసిన దేశభక్త కొండా వెంకటప్పయ్య నా గుంటూరు.
- చీరాల-పేరాల ఉద్యమాన్ని నడిపిన దుగ్గిరాల గోపాల కృష్ణయ్య నా గుంటూరు.
- మూడు సార్లు నిషేధానికి గురైన నవల 'మాలపల్లి' రచయిత, స్వాతంత్ర్య సమరయోధుడు ఉన్నవ లక్ష్మీ నారాయణ నా గుంటూరు.
- బాల వితంతువులను చేరదీసి విద్యాబుధ్ధులు గరిపి గౌరవప్రదమైన బ్రతుకులను ఇచ్చిన ఉన్నవ లక్ష్మీబాయమ్మ నా గుంటూరు.
- నిస్వార్ధ సేవకు నిరుపమానమైన ఉదాహరణ వావిలాల గోపాలకృష్ణయ్య నా గుంటూరు.



- దేశంలోనే మొట్టమొదటిసారిగా మునిసిపల్ ఆఫీసుపై మువ్వన్నెల ?ండా ఎగురవేసి బ్రిటీష్ అధికారాన్నే సవాలు చేసిన నడింపల్లి నరసింహారావు నా గుంటూరు.
- రైతు లేనిదే దేశం లేదని అహర్నిశలు వారి శ్రేయస్సుకై పాటుబడ్డ గోగినేని రంగనాయకులు (N.G.Ranga) నా గుంటూరు.
- ఐదుగురు ముఖ్యమంత్రులను, నలుగురు అసెంబ్లీ స్పీకర్లను అందించిన చరిత్ర నా గుంటూరు.
- కేంద్ర కేబినెట్‌లో ఒకే సమయంలో ఒకే జిల్లానుండి ఇద్దరు మంత్రులు ఉన్న ఏకైక జిల్లా నా గుంటూరు.
- పొగాకు, మిర్చి, పత్తి, పసుపు వంటి వాణిజ్య పంటలకు నెలవు నా గుంటూరు.
- శాకంబరీదేవీ ప్రసాదం, ఆంధ్రశాకం గోంగూర నా గుంటూరు.
- భగభగ మంటలు మండించే మిరప్పళ్ళ కారం నా గుంటూరు.
- గలగలా పారే కృష్ణమ్మ కెరటాలతో సస్యశ్యామలమైన కృష్ణా డెల్టా నా గుంటూరు.
- విద్యారంగానికి పంచ మాతృకలుగా విరాజిల్లుతున్న 135 సంవత్సరాల ఆంధ్ర క్రైస్థవ కళాశాల, వంద సంవత్సరాల చరిత్ర కలిగిన హిందూ కళాశాల, యాభై సంవత్సరాల వయసున్న జాగర్లమూడి కుప్పుస్వామి చౌదరి కళాశాల, తెల్లాకుల జాలయ్య పోలిశెట్టి సోమసుందరం కళాశాల, (మునిసిపాలిటీ ఆధ్వర్యంలో మహిళలకు కళాశాల ప్రారంభించి, తరువాత బ్రిటీష్ ప్రభుత్వానికి అంటగట్టిన లౌక్యుడు తెల్లాకుల జాలయ్య గారు) ప్రభుత్వ మహిళా కళాశాలల వైభవంతో Oxford of Andhra అని పేరుగన్నది నా గుంటూరు.
- దేశ విదేశాలలో స్థిరపడ్డ తెలుగు వైద్యులలో అధిక శాతం గుంటూరు మెడికల్ కాలేజీ విద్యార్థులే అన్నది జగమెరిగిన సత్యం. అది నా గుంటూరు.
- గుంటూరు ప్రభుత్వ హాస్పిటల్ అంటే సామాన్య జనం నుండి కోటీశ్వరుడి వరకు అందరూ కోరుకునేదే.
- Guntur is considered as Medical Hub of AP.
- ప్రపంచ ప్రఖ్యాతి గాంచిన శాస్త్రవేత్త యలవర్తి నాయుడమ్మ, ప్రొ. వాసిరెడ్డి శ్రీ కృష్ణ, ప్రొ.కె.సచ్చిదానంద మూర్తి, ప్రతి ఇంటా వినిపించే సుందరకాండ ఎమ్మెస్ రామారావు, ప్రవచన కర్త శ్రీ మైలవరపు శ్రీనివాసరావు నా గుంటూరు.
- మెడికల్, ఇంజనీరింగ్ .... ఇప్పుడు CA కోచింగ్‌లకు పుట్టినిల్లు నా గుంటూరు.
- ప్రపంచ ప్రఖ్యాతి గాంచిన చార్టర్డ్ ఎకౌంటెంట్, ICFAI Founder Governor నండూరి జ్యోతిర్మయి యశస్వి నా గుంటూరు.
- శాస్త్రీయ సంగీత దిగ్గజం మంగళంపల్లి బాల మురళి గారి గురువు, త్యాగరాజ స్వామి శిష్య పరంపరలో ఒకరైన పారుపల్లి రామకృష్ణయ్య, పురాణం పురుషోత్తమ శాస్త్రి, కొమండూరి శేషాద్రి, కర్లపాలెం చంద్రమౌళి మరియు వారి శిష్యులైన నాదస్వర విద్వాంసులు షేక్ సుభానీ, కాలీషా దంపతులు (పద్మశ్రీ అవార్డుల గ్రహీతలు), రాజనాల వేంకట్రామయ్య, వింజమూరి వరదరాజయ్యంగారు, సంస్కృతాంధ్ర పండితులు శ్రీమాన్ కొమండూరి సీతారామాచార్యులు నా గుంటూరు.
- సినీ ప్రముఖులైన చక్రపాణి, వేమూరి గగ్గయ్య, గోవిందరాజుల సుబ్బారావు, నాగయ్య, ముక్కామల, కాంచనమాల, ఛాయా దేవి, సావిత్రి, జమున, కొంగర జగ్గయ్య, శారద, ప్రభ, దివ్యవాణి, జయలలిత, సుమలత, రాగిణి, బాలయ్య, గుమ్మడి, ధూళిపాళ, డేరింగ్ అండ్ డాషింగ్ కృష్ణ, ఏవియస్, వీర నరసింహాపుర అగ్రహారీకురాలైన భానుమతి, కొసరాజు రాఘవయ్య, ముదిగొండ లింగమూర్తి, సియస్సార్, వంగర వెంకట సుబ్బయ్య, కె. విశ్వనాధ్, గాన కోకిల ఎస్. జానకి, మాధవపెద్ది సత్యం, గోఖలే, బ్రహ్మానందం, జీవా, ప్రదీప్ శక్తి, బోయపాటి శీను, కొరటాల శివ, పోసాని, సంగీత 'చక్రవర్తి', గాయని సునీత, గాయకుడు మనో, సినీ రచయిత మాడభూషి దివాకర బాబు, సంగీత దర్శకుడు, గేయ రచయిత వోగేటి నాగ వేంకట రమణ మూర్తి (స్వర వీణాపాణి), హాస్య రచయిత్రి పొత్తూరి విజయలక్ష్మి, సూర్యదేవర రామమోహనరావు, సినీ, టి.వి. సీరియల్ రచయితలు గూడూరు విశ్వనాధ శాస్త్రి, మాడభూషి వేంకటేష్, సినీ రచయితలు, దర్శకులు అయిన బుర్రా సాయి మాధవ్, రాజేంద్ర భరద్వాజ, క్రిష్ జాగర్లమూడి, కే.యస్. రవీంద్ర, బయ్యవరపు వేంకటేశ్వరరావు, గుంటూరు శాస్త్రిగా ప్రసిద్ధి చెందిన GSRK శాస్త్రి, నాటక, సినీ రచయిత ఋశ్నేశ్వరరావు, నాటక రంగ ప్రముఖుడు నాయుడు గోపి నా గుంటూరు.
- పారిశ్రామికవేత్తలలో సుప్రసిద్ధులైన వెలగపూడి రామకృష్ణ ICS నా గుంటూరు.
- యువ డాషింగ్ & రెబల్ క్రికెటర్ అంబటి రాయుడు నా గుంటూరు. చదరంగంలో గ్రాండ్ మాస్టర్ ద్రోణవల్లి హారిక నా గుంటూరు.
- పిడుగురాళ్ళ, రాగి నిక్షేపాల అగ్నిగుండాల, నరుకుళ్ళపాడు, ఫిరంగిపురం .... ఈ పేర్లు వింటేనే ప్రత్యర్థికి కాళ్ళు వణుకుతాయి. అదీ నా గుంటూరు.
- శిల్పకళకు నెలవు దుర్గి నా గుంటూరు.
- విప్లవ నాయకుడు అక్కిరాజు హరగోపాల్ నా గుంటూరు.
- మొట్టమొదటగా 1913 లో ఆంధ్రులకు ప్రత్యేక రాష్ట్రం కావాలని నినదించింది నా గుంటూరు ....
- గోంగూరంటే ముందుంటాం. మిరప్పళ్ళ కారం మాదే నంటాం.
- దేనికైనా ముందుంటాం ....
- మాటలో సూటిదనం, నిక్కచ్చితనం, పొగరు, విగరు ఉన్నదే నా గుంటూరు ....
- ఇంతటి ఘన చరిత్ర ఉన్న ప్రాంతాన్ని మీకు పరిచయం చేసిన అధరాపురపు మురళీకృష్ణ పుట్టి పెరిగిన ఊరు గుంటూరు.

**ఇదీ గుంటూరు అంటే ....**

- అధరాపురపు మురళీకృష్ణ

జనం గుండె చప్పుడు
# మహానాడు
www.mahanaadu.com
డిజిటల్ న్యూస్ పేపర్ || గురువారం 23, మే 2024



## ఇంగ్లీష్ మీడియం వికసించిందా... వికటించిందా?

- ఢిల్లీ విద్యావిధానంలో సంస్కరణలు పాటించలేదు
- పంతులు బాగుంటే పంచకింద కూర్చున్నా చదువు వస్తుంది
- ఈ చిన్న లాజిక్‌ని ఉద్దండులైన ఐఏఎస్ అధికారులు ఎలా మర్చిపోయారో

నాడు నేడు పేరుతో ఏపీలోని 57000 స్కూళ్లు 16000 కోట్ల రూపాయల ఖర్చుతో రూపురేఖలు మార్చడానికి చేపట్టిన బృహత్ కార్యక్రమం. మొదటి దశలో 15715 స్కూళ్ళు 3700 కోట్ల ఖర్చుతో చేపట్టడం అభినందనీయం. రెండవ దశ పనులు మొదలైనా నిధుల కొరత కారణంగా నత్తనడకన సాగుతున్నాయి. తుదిదశ గురించి ఉలుకూ లేదు పలుకు లేదు. ఇవి కాకుండా మండల స్థాయి, ఇతర పెద్దస్కూళ్లు నాబార్డ్ నిధులతో చేపడతాం అని 5 ఏళ్ళుగా చెవుతున్నా ముందుకు వెళ్లిన దాఖలాలు లెవ్వు.

నాడు నేడు కార్యక్రమం ద్వారా మరుగుదొడ్లు, మంచినీరు, కాంపౌండ్ వాల్ , రంగులు, ఫాన్స్, తరగతి గదులు ఇలా 12 గణనీయమైన మార్పులు జరిగాయి అని చెపుతున్నా అసలు విషయం గురించి అదేనండి.. బోధనా సిబ్బంది కెపాసిటీ బిల్డింగ్, స్కిల్ డెవలప్మెంట్, పర్సనాలిటీ డెవలప్మెంట్ గురించి ఎక్కడా ప్రస్తావించిన దాఖలాలు లెవ్వు. పంతులు బాగుంటే పంచకింద కూర్చున్నా చదువు వస్తుంది అంటారు. ఈ చిన్న లాజిక్ ని ఉద్దండులైన ఐఏఎస్ అధికారులు అప్పుడు రాజశేఖర్, మురళి , ఇప్పుడు ప్రవీణ్ ప్రకాష్ ఎలా మర్చిపోయారో, లేదా ప్రియారిటీగా ఎందుకు గుర్తించలేదో అర్ధం కావటం లేదు.

వాస్తవంగా చూస్తే ఇటీవల కాలంలో విద్య, ఆరోగ్యం విషయాల్లో గణనీయమైన మార్పులతో ప్రజామోదం పొందింది ఢిల్లీలోని కేజ్రీవాల్ ప్రభుత్వం. విద్య విషయంలో ఢిల్లీ లోని స్కూల్ టీచర్స్ స్కిల్స్ అస్సెస్మెంట్ చేసి సుమారు 1000 పైగా టీచర్స్ వివిధ విభాగాల్లో గుర్తించి వారిని హార్వర్డ్, కేంబ్రిడ్జి లాంటి ప్రపంచంలోని ఉన్నత విద్యాలయాలకు శిక్షణకు పంపి , వచ్చిన తరువాత వారిని మాస్టర్ ట్రైనర్స్ గా వాడుకొని ఇతర టీచర్స్ కి ట్రైనింగ్ ఇప్పించడం, తరువాత ఉద్యోగసంఘాలను ఒప్పించి పారదర్శకంగా పోస్టింగ్స్ ఇవ్వడం, కొద్దిరోజుల్లోనే గణనీయ మార్పులు రావడం, కార్పొరేట్ సంస్థలు ప్రభుత్వం తెస్తున్న మంచి మార్పులను గుర్తించి CSR ఫండింగ్ ద్వారా స్కూల్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ అభివృద్ధికి తోడ్పడటం చెకచెకా జరిగిపోయాయి.

2019లో ప్రభుత్యం మారకముందే ఢిల్లీ ప్రభుత్వ విద్యావిధానాన్ని నాబోటివాళ్ల ద్వారా విన్న పార్టీ అభిమానులు కొందరు ఢిల్లీ స్కూళ్ళు చూడటం, వచ్చిన తరువాత ప్రభుత్వంలో పదవులు చేపట్టటం జరిగిందికాని, ఢిల్లీ విద్యావిధానంలో సంస్కరణలు పాటించలేదు. పైగా ముందు చేయాలసింది వెనుక, వెనుక చేయాలసింది ముందు చేస్తున్న దాఖలాలు కనిపిస్తున్నాయి.

ఇంత పెద్ద ఎత్తులో స్కూల్ infrastruture అభివృద్ధితో పాటు అమ్మవడి , విద్యాదీవెన, వసతిదీవెన, గోరుముద్ద, ఇంగ్లీష్ మీడియం, ఐబీ అంటూ అనేక కార్యక్రమాలు చేపట్టినా 2021-22లో 44 లక్షల పైచిలుకుకి పెరిగిన స్కూల్ ఎన్రోల్మెంట్ 2023-24లో సుమారు 35.5 లక్షలకు పడిపోవటం, అమ్మవడి తీసుకొని ప్రైవేట్ స్కూళ్ళకి బారులు తీరటం దేనికి సంకేతం? వేల కోట్లు ప్రజాధనం ఖర్చు చేసి నాణ్యమైన విద్య ప్రభుత్వపాఠశాలలలో దొరకడంలేదు అని అమ్మవడి అందుకొన్న తల్లులు భావించేలా చేయడం మంచిది కాదు.

ఇప్పటికైనా అధికారులు లోపాలు గుర్తించి ఉపాధ్యాయుల నాణ్యతా ప్రణామాలు పెంచి, టీచర్స్ ని మార్పులో ముఖ్య భూమిక పోసించేలా చేసి, వారికి గౌరవం పెరిగేలా చూసి ప్రజలు ప్రభుత్వ సేవలకు ముగ్దులాయేలా ప్రవర్తించాలి.

నాడు నేడు ద్వారా ఇప్పటివరకు ప్రభుతం చేసిన విద్యా సంస్కరణలు గుర్తించి ఎక్కువసంఖ్యలో అధికార పక్షానికి ఓట్లు వేసారా, లేదు ప్రభుత్వం చెప్పింది ఎక్కువ, చేసింది తక్కువ, చేయవలసింది చాలా ఉంది, ప్రభుత్వ పాఠశాలల చదువుపై నమ్మకంలేదు మార్పు కావాలి అని ప్రతిపక్షాన్ని ఆదరించారా తెలియాలంటే జూన్ 4న బాక్సులు బద్దలయేదాకా ఆగాలసిందే.

ఓటర్ తీర్పుకి విలువిద్దాం - ప్రజాస్వామ విలువలు పరిరక్షిద్దాం.

- పులగం సురేష్
జర్నలిస్టు




## కాంగ్రెస్ తప్పులు ఆగడం లేదు..

- అన్నదాతలకు తిప్పలు తప్పడం లేదు
- ట్విట్టర్‌లో కాంగ్రెస్ ప్రభుత్వం పై కేటీఆర్ ఫైర్

**హైదరాబాద్, మహానాడు:**
కాంగ్రెస్ పాలనలో మళ్లీ దుర్భిక్షం తాండివస్తోందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆవేదన వ్యక్తం చేశారు. తెలంగాణకు మళ్లీ చెడ్డరోజులొచ్చాయన్న కేటీఆర్.. రైతులు- కరెంట్ కోతలపై ట్వీట్ చేశారు. ఆ మేరకు నిన్న రైతులు తమ పాసు బుక్కులను క్యూలో ఉంచిన ఫొటోను జతపరిచారు.

### 6 దశాబ్దాల కన్నీటి దృశ్యాలు..!
**6 నెలల కాంగ్రెస్ పాలనలోనే ఆవిష్కృతం..!!**

పదేళ్లు కనిపించని కరెంట్ కోతలను చూస్తున్నం
విద్యుత్తు సబ్ స్టేషన్ల ముట్టడిలను చూస్తున్నం

కాలిన మోటర్లు, పేలిన ట్రాన్స్ఫార్మర్లు చూస్తున్నం
ఇన్నాళ్లకు ఇన్వర్టర్లు-జనరేటర్ల మోతలు చూస్తున్నం

సాగునీరు లేక ఎండిన పంట పొలాలను చూస్తున్నం

ట్రాక్టర్లు ఉండాల్సిన పొలంలో ట్యాంకర్లు చూస్తున్నం
చుక్కనీరు లేక బోసిపోయిన చెరువులను చూస్తున్నం

పాత అప్పు కట్టాలని రైతులకు నోటీసులు చూస్తున్నం
రైతుబంధు కోసం నెలలపాటు పడిగాపులు చూస్తున్నం
తడిసిన ధాన్యాన్ని కొనే దిక్కు లేని దుస్థితి చూస్తున్నాం

పదేళ్ల తరువాత అన్నదాతల ఆత్మహత్యలు చూస్తున్నం
చివరికి ఇవాళ జోగిపేటలో..

విత్తనాల కోసం రైతుల మొక్కులు...
క్యూలైన్ లో పాసుబుక్కులు చూసినం...!

కాంగ్రెస్ తప్పులు ఆగడం లేదు..!
అన్నదాతలకు తిప్పలు తప్పడం లేదు..!!

ఈ వైఫల్యాల కాంగ్రెస్ పాలనలో..
ఇలాంటి విషాద దృశ్యాలు ఇంకెన్ని చూడాలో..!!

జై కిసాన్! జై తెలంగాణ !!

## పిన్నెల్లిని వెంటనే అరెస్ట్ చేయాలి

- బీజేపీ అధికార ప్రతినిధి ఆర్ డి. విల్సన్

**విజయవాడ, మహానాడు:**
మాచర్లలో పోలింగ్ బూత్‌లో చొరబడి విధ్వంసం సృష్టించిన మాచర్ల ఎమ్మెల్యే పిన్నెల్లి రామ కృష్ణా రెడ్డి ని తక్షణం అరెస్ట్ చేయాలి అని బిజెపి రాష్ట్ర అధికార ప్రతినిధి ఆర్. డి. విల్సన్ డిమాండ్ చేశారు. పోలింగ్ భూత్ లో అడ్డుకున్న నంబూరి అనే వ్యక్తి పై పోలింగ్ తర్వాత చేసిన దాడి పాశవికం. ఈ దుర్మార్గం గురించి తెలిసినా పోలీస్ యంత్రాంగం అరెస్టు చేయకపోవడం దారుణం అన్నారు. ఎన్నికల కమీషన్ ఈవియం మిషన్ ని ధ్వసం చేసిన వ్యక్తి పై చర్యలు తీసుకోక పోవడం పలు అనుమానాలకు తా విస్తుందన్నారు.

**సిఎస్‌ని సస్పెండ్ చేసి విచారణ జరపాలి**

ఆంధ్రప్రదేశ్ చీఫ్ సెక్రటరీ జవహర్ రెడ్డి కేవలం జగన్మోహన్ రెడ్డి మెహర్బానీ కోసమే పని చేశారు తప్పా ఎన్నికలు వ్యవస్థను కాపాడలేదని తను వృత్తి ధర్మాన్ని నెరవేర్చలేదని విల్సన్ దుయ్య పట్టారు. ఆంధ్రప్రదేశ్ పరిపాలన వ్యవస్థకు కళంకం తీసుకొచ్చిన జవహర్ రెడ్డిని సస్పెండ్ చేసి విచారణ జరపాలన్నారు.

**సిట్ నివేదిక ఒక డొల్ల**

అల్లర్ల పై వేసిన సిట్టివేదిక ఒక డొల్లని..నేరుగా పాత్ర వున్న



చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి కొడుకుని గాని, మాచర్లలో విధ్వంసానికి కారణమైన పిన్నెల్లి రామకృష్ణారెడ్డి సోదరుడ్ని గానీ అరెస్ట్ ఆదేశాలు ఇవ్వకుండా ఒక డొల్ల నివేదిక ఇచ్చారని పోలింగ్ తదనంతరం జరిగిన దుర్మార్గాలపైన సిట్టింగ్ జడ్జిపై విచారణ జరపాలన్నారు. డిజిపి తక్షణం స్పందించకపోతే ఆయనపై కూడా చర్యలు తీసుకోవాలని ఎన్నికల కమిషన్ని విల్సన్ కోరారు.

## ఇంకా నమ్మించడానికి
# వైకాపా ఎందుకు ప్రయత్నిస్తోంది?

- ఒక మనిషి అబద్ధానికి ఎలా ప్రభావితం అవుతాడు?

**కాగ్నిటివ్ బైయాస్ (అభిజ్ఞా పక్షపాతం):** మన మెదళ్లు సమాచారాన్ని త్వరగా అర్థం చేసుకోడానికి మానసిక షార్ట్‌కట్‌లను ఉపయోగిస్తాయి. కానీ ఈ షార్ట్‌కట్‌లు కొన్నిసార్లు మనలను తప్పుదోవ పట్టించవచ్చు.

ఉదాహరణకు, మన మౌలిక నమ్మకాల్ని ధృవీకరించే సమాచారానికి మెదడు ప్రాధాన్యం ఇస్తుంది, అది తప్పుడుది అయినప్పటికీ.

2019లో జగన్ గెలుస్తాడు అని చెప్పారు అలాగే జరిగింది. ఇప్పుడూ చెబుతున్నాడు కాబట్టి గెలుస్తాడు అని వైకాపాను నమ్మే అభిమానులు నమ్ముతారు.

**ఎమోషనల్ మానిపులేషన్ (భావోద్వేగాలకు గురిచెయ్యడం):**
మనలను భావోద్వేగాలకు తరచుగా గురిచేసే ప్రచారం పట్ల ఆకర్షితులం అవుతాం. ఉదాహరణకు భయం, కోపం లేదా దేశభక్తి. ఇది మన నిర్ణయాలను తారుమారు చేస్తుంది. దానిని ప్రశ్నించకుండా ఏదైనా నమ్మడానికి మనలను మరింత ప్రేరేపిస్తుంది.

ఉదాహరణకు, అమరావతి అనేది కమ్మ కులం వారిది అనే అబద్ధాన్ని ప్రచారం చేసి, నమ్మింపజేసి, దాని పట్ల కోపాన్ని పెంచడం. అక్కడ విధ్వంసం చేసి భయాన్ని సృష్టించి మిగిలిన వారిని సంతోషపెట్టడం. మూడు రాజధానులు అని మూడు ప్రాంతాల్లో భావోద్వేగాలకు గురిచేయడం. వైజాగ్‌లో ప్రమాణ స్వీకారం చేస్తున్నాడు 9వ తేదీ జగన్ అనేది ఆ కోవలోదే. ఆ పార్టీ వస్తే మన మైనారిటీలకు ముప్పు అనే భయాన్ని రేకెత్తిం చడం. ఇలాంటి ప్రచారం వాట్సాప్‌లలో ఎక్కువగా పంపి స్తుంటారు.



**క్రిటికల్ థింకింగ్ పవర్ లేని అసమర్ధత (విమర్శనాత్మక ఆలోచనా నైపుణ్యాల యొక్క కొరత):**
ఇది తప్పుడు ప్రచారం అని ప్రతి ఒక్కరూ గుర్తించలేరు. ప్రచారంలో ఏమాత్రం నిజం వుంది అని నిష్పక్షపాతంగా ఆలోచన చేసి, దాని యొక్క ఉద్దేశాన్ని గుర్తించడం లాంటి వాటికి కొంత సాధన - సమయం తీసుకుంటుంది కాబట్టి ఆ దిశగా ప్రయత్నించరు.

ఉదాహరణకు, జగన్ చెప్పే వైనాట్ 175 అనేది అబద్ధం అని తెలుసు. అది అయ్యేపనా కాదా అని ఆలోచించలేని అసమర్థత ఉండే మనుషులు కూడా ఉండవచ్చు.

**ట్రస్ట్ ఇన్ అథారిటీ ఫిగర్స్ (వ్యవస్థల/సంస్థల పట్ల విశ్వాసం):**
ప్రజలు గౌరవనీయమైన వార్తా సంస్థ లేదా ప్రభుత్వ అధికారి వంటి నమ్మకమైన సోర్స్ నుండి వచ్చిన సమాచారాన్ని నమ్మే అవకాశాలు ఎక్కువ.

ఉదాహరణకు, సాక్షి ప్రింట్ & ఎలక్ట్రానిక్ మీడియా పెట్టి, టీవీ9 లాంటి స్పాన్సర్ మీడియాలలో రజినీకాంత్ ఇంటర్వ్యూ / విశ్లేషణలు పెట్టించి, వాటితో అబద్దాలను ప్రచారం చేయడం. ఒక్కోసారి ప్రభుత్వ సలహాదారు సజ్జల లేదా ఎసిబి లేదా పబ్లిక్ ప్రాసిక్యూటర్లతో మీడియా ఇంటర్వూలు ఇప్పించి నమ్మించ డానికి ప్రయత్నించడం.

ఎన్నికల్లో గెలుస్తున్నాం అని పదేపదే సజ్జలతో/ మంత్రులతో చెప్పించడం ఆ కోవలోదే. జాతీయ దినపత్రికతో ప్రచారానికి ఎంఓయూ చేసుకొని, ఆ డబ్బులు ఇప్పించినదువలన తమ స్పాన్సర్డ్ సంస్థతో చేయించిన సర్వేని అందులో వేయించి, ఆ దినపత్రిక సర్వేలా నమ్మించాలని ప్రయత్నించడం. ఆ తరువాత ఆ సర్వేని ఉటంకిస్తూ సొంత సాక్షిలో కొమ్మినేని లాంటి వారితో సంపాదకీయం వ్రాయించడం.

**ఎక్స్‌పోజర్ & రిపిటీషన్ (వ్యాప్తి మరియు పదే పదే ప్రచారం చెయ్యడం):**
నమ్మించాలనుకొన్న మాటను ప్రజలకు పదేపదే చెప్పడం. అది నిజం కాకపోయినా, నమ్మే అవకాశం ఎక్కువ. ఇది ప్రచారకర్తలు తరచుగా ఉపయోగించే పద్ధతి.

ఉదాహరణకు, ఎన్నికలు అయ్యాక కూడా మేము గెలుస్తున్నాం అని నాయకులతో చెప్పించడం. జనం నమ్మకపోయినా.. దేశం నుండి వెళుతూ వెళుతూ మనం ఇంకా భారీ ఎత్తున గెలుస్తున్నాం అని జగన్ తో చెప్పించడం. మళ్లీ ఓడే కుప్పం లాంటి స్థానాల్లో కూడా గెలుస్తున్నాం గెలుస్తున్నాం అని పెద్దిరెడ్డి లాంటి వారితో అబద్ధాలను పదే పదే చెప్పించడం.

మొదట మనసు అంగీకరించకపోగా నవ్వు వస్తుంది. తరువాత సంశయం కలుగుతుంది. ఆ తరువాత భ్రమకు గురవుతారు. ఆ తరువాత దశలో నమ్ముతారు.

ఇవన్నీ ఎందుకు అంటే..

ఇంకా వ్యవస్థలతో చేయించుకోవాల్సిన పనులు ఉన్నాయి. ఉదాహరణకు, అక్రమ రవాణా బియ్యం నుండి ఇసుక వరకు ఉండవచ్చు. అవి తరలించేసుకోవాలి. గనుల లీజులు కావచ్చు. విదేశాలకు చెక్కేయడానికి ఏర్పాట్లు చేసుకోవాల్సిన సెటిల్మెంట్స్ వుండవచ్చు. ముఖ్యంగా గౌరవంగా పోవడానికి ఓట్ల లెక్కింపు వద్దకు ఏజెంట్లు కావాలి. ఓ పాతిక మంది వచ్చినా రన్నింగ్ పార్టీగా బేరం పెట్టి పోవడానికి కావచ్చు.

కారణాలు ఏవైనా, మేకపోతు గాంభీర్యంతో జూన్ 4 వచ్చే ఫలితాల లోపు ఎన్నో అబద్దాలను ప్రచారం చేస్తోంది వైకాపా. విశ్లేషణ చేసుకోలేని మనుషులు భ్రమపడి నిజమనుకోవచ్చు. అవి నమ్మి బెట్టింగ్ లకు పోయి పోగొట్టుకోకుండా ఈ వ్యాసం ఉపయోగపడి, ఒక్క జీవితాన్ని నిలబెట్టినా ప్రయోజనం నెరవేరినట్లే.

- చాకిరేవు

6

జనం గుండె చప్పుడు
# మహానాడు
www.mahanaadu.com

డిజిటల్ న్యూస్ పేపర్ ‖ గురువారం 23, మే 2024

# ధాన్యం మొలకెత్తుతున్నా కొనరా?

- తరుగు పేరుతో మరో మోసమా?
- మాజీ మంత్రి హరీష్‌రావు ధ్వజం
- కొనుగోలు కేంద్రం సందర్శన

సిద్దిపేట, మహానాడు:
సిద్దిపేట జిల్లా చిన్నకోడూరులోని వడ్ల కొనుగోలు కేంద్రాన్ని మాజీ మంత్రి హరీష్‌రావు బుధవారం సందర్శించారు. ఈ సందర్భంగా మీడియాతో మాట్లాడు తూ తుఫాన్ ప్రభావంతో వచ్చే మూడురోజులు వర్షాలు పడతాయని వాతావరణ శాఖ హెచ్చరిస్తున్నా ప్రభుత్వం రోజుల తరబడి వడ్లు కొనకపోవడం వల్ల వడ్లు తడిచే అవకాశం ఉందన్నారు. చిన్నకోడూరు కేంద్రాల్లో రైతులు 20 రోజులుగా వేచిచూస్తున్నారని తెలిపారు. ధాన్యం ఒకటికి రెండుసార్లు తడిసి మొలకెత్తింది. రైస్ మిల్లుకు వెళ్లాక తేమ శాతం ఎక్కువ ఉందని, మొలకెత్తిందని కొనడం లేదని తెలిపారు. ఒకవేళ కొన్నా తరుగు తీసేయడం వల్ల సంచికి మూడు కిలోలు కోత పెట్టే పరిస్థితి ఏర్పడుతుందని వివరించారు. తరుగు లేకుండా వెంటనే వడ్లు కొనాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.



తడిచిన, మొలకెత్తిన వడ్లను కూడా కొనాలని కోరారు. 40 శాతం ధాన్యం ఇంకా కొనుగోలు కేంద్రాల్లోనే ఉంది. లారీల సంఖ్య పెంచి ధాన్యాన్ని కొనాలని ప్రభుత్వాన్ని కోరుతున్నాం.

### జిల్లా మొత్తం దొడ్డు వడ్లే..

చిన్నకోడూరు రైతులతో మాట్లాడినప్పుడు ఇంటి అవసరాలకు మాత్రమే సన్న వడ్లు పండిస్తామని, పండిరచే మిగతా వడ్లన్నీ దొడ్డువడ్లేనని చెబుతున్నారు. పెట్టుబడి ఎక్కువ దిగుబడి తక్కువైన సన్నరకాన్ని సాధారణంగా రైతులు సాగు చేయరు. సిద్దిపేట జిల్లాలో 3,38,389 ఎకరాల్లో వరి సాగయింది. 3 లక్షల 21 వేల ఎకరాల్లో దొడ్డు రకం వేశారు. 16 వేల ఎకరాల్లో మాత్రమే సన్నరకం వేశారు. రూపాయికి 95 శాతం దొడ్డు వడ్లు పండిరచే వాళ్లకు బోనస్ ఎగ్గొట్టి కేవలం ఐదు శాతం సన్నబడ్లు పండిరచే వాళ్లకు బోనస్ ఇస్తామనడం రైతులను దగా చేయడమే. ఎకరానికి 7500 రైతు భరోసా ఇస్తామని చెప్పిన కాంగ్రెస్ ప్రభుత్వం వ్యవసాయ పనులు మొదలుకాక ముందే జూన్‌లోనే ఇవ్వాలని డిమాండ్ చేస్తు న్నాం. ఆగ్రో సేవా కేంద్రాల్లో పచ్చి రొట్టె విత్తనాలు ఇవ్వడం లేదు. విత్తనాల కోసం రైతుల పాస్ పుస్తకాలు లైన్లో పెట్టి వేచి చూసే పరిస్థితి ఏర్పడిరది. రాష్ట్రంలో ఎక్కడా కూడా పచ్చి రొట్టె విత్తనాలు అందుబాటులో లేక రైతులు ఇబ్బంది పడుతున్నారు. క్షేత్రస్థాయిలో ఏం జరుగుతుందన్న విషయం తెలుసుకోవడానికి మంత్రులు కొనుగోలు కేంద్రాలను సందర్శించాలని కోరారు.




పోలింగ్ రోజు పాల్వాయి గేట్ దగ్గర ఈవీఎంను ధ్వంసం చేసిన మాచర్ల ఎమ్మెల్యేను నంబూరి శేషగిరిరావు అనే పెద్దాయన అడ్డుకున్న విషయం తెలిసిందే. అదేరోజు సాయంత్రం ఎమ్మెల్యే అనుచరుడు శేషగిరిరావు ఇంటికి వెళ్లి గొడ్డలితో దాడి చేశాడు. దాంతో ఆయనకు తలపగిలి 12 కుట్లు పడ్డాయి.

# మొలకెత్తిన వడ్లను కొనండి

- రైతుకు మద్దతుగా హరీష్‌రావు ట్వీట్
- ధాన్యం కొనుగోళ్లలో నిర్లక్ష్యంపై ఆగ్రహం

హైదరాబాద్, మహానాడు:
ఐదు రోజుల్కెనా ప్రభుత్వం వడ్లు కొనకపోవడంతో ఆవేదనకు గురైన సంతోష్ అనే రైతుకు మద్దతుగా ఎక్స్ వేదికగా మాజీ మంత్రి హరీష్‌రావు స్పందించారు.
కాంగ్రెస్ ప్రభుత్వం వడ్ల కొనుగోలులో చూపుతున్న తీవ్ర నిర్లక్ష్యానికి మెదక్ జిల్లాకు చెందిన సంతోష్ అనే రైతు కష్టాలే నిదర్శనమన్నారు. మెదక్ జిల్లా చేగుంట మండలం పులిమామిడి కిష్టాపూర్ గ్రామానికి చెందిన సంతోష్ సిద్దిపే ట జిల్లా గాగులాపూర్ అన్నపూర్ణ రైస్ మిల్లుకు వారి గ్రామం నుంచి ఐదు లారీల వడ్లను పంపారు. ఐదురోజుల్కెనా ప్రభుత్వం కొనడం లేదు.

### కొనడానికి నిరాకరిస్తున్నారు...

అధికారుల జాప్యంతో ధాన్యం మొలకెత్తింది. ఇప్పుడు కొనడం సాధ్యం కాదని తిరిగి తీసుకెళ్లండి అని నిరాకరిస్తున్నారు. సంతోష్ కాళ్లావేళ్లా పడితే లారీకి 50 బస్తాలు తరుగు తీస్తేనే కొంటామని, లేకపోతే కొనమని నిర్లక్ష్యంగా చెబుతున్నారు. ఐదురోజులుగా డ్రైవర్లకు భోజన వసతి సదుపాయాల ఖర్చును సంతోష్‌తో పాటు గ్రామస్తులు భరిస్తున్నారు. ప్రభుత్వం మొలకెత్తిన వడ్లను కొంటామని చెబుతున్నా అధికా రుల నుంచి ఎలాంటి స్పందనా లేదని హరీష్‌రావుకు ఫోన్ చేసి ఆవేదన వ్యక్తం చేశారు.
దీంతో ఆయన మెదక్ జిల్లా కలెక్టర్, సిద్దిపేట కలెక్టర్, సంబంధిత శాఖ ల అధికారులు వెంటనే స్పందించి సంతోష్ సమస్యను పరిష్కరించాలని ట్విట్టర్ వేదికగా కోరారు.

# బీసీ డిక్లరేషన్ ఏమైంది రేవంత్?

- లక్ష కోట్ల బడ్జెట్ అమలు చేస్తున్నారా?
- రిజర్వేషన్లను 55 శాతానికి పెంచుతారా?
- సివిల్ కాంట్రాక్టులు, వైన్స్‌లో రిజర్వేషన్లు ఇస్తున్నారా?
- బీఆర్ఎస్ నేత గట్టు రామచంద్రరావు ప్రశ్నలు



హైదరాబాద్, మహానాడు:
బీఆర్ఎస్ నేత గట్టు రామచంద్రరావు బుధవారం తెలంగాణ భవన్‌లో మీడియా సమావేశంలో మాట్లాడారు. కాంగ్రెస్ పార్టీ బీసీల కిచ్చిన హామీలు తుంగలో తొక్కు తోందని మండిపడ్డారు. కామారెడ్డిలో అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా ప్రకటించిన బీసీ డిక్లరేషన్‌ను కాంగ్రెస్ పార్టీ మరచిపోయిందన్నారు. స్థానిక సంస్థల రాజకీయ రిజర్వేషన్లను 23 శాతం నుంచి 42 శాతానికి పెంచుతామని హామీ ఇచ్చారు. స్థానిక ఎన్నికలు ముంచుకొస్తున్నా ప్రభుత్వం రిజర్వేషన్ల పెంపు దిశగా ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదు. జనాభా దామాషా ప్రకారం బీసీ లకు 55 శాతం రిజర్వేషన్లు పెంచాకే స్థానిక ఎన్నికలు నిర్వహించాలని డిమాం డ్ చేశారు.

### లక్ష కోట్ల బడ్జెట్ అమలు చేశారా?

బీసీ కుల గణనపై ఆర్భాటంగా ప్రకటన చేశారు. ఇంతవరకు బీసీ కమిషన్‌కు ఈ దిశగా ఎలాంటి సూచనలు ఇవ్వలేదు. బీసీల సబ్‌ప్లాన్ బడ్జెట్‌కు మొదటి అసెంబ్లీ సమావేశాల్లోనే చట్టబద్ధత తెస్తామని హామీ ఇచ్చారు. ఐదేళ్లలో బీసీలకు బడ్జెట్లో లక్ష కోట్లు కేటాయిస్తామన్నారు. మొదటి బడ్జెట్‌లో కేటాయించింది నామమాత్రపు నిధులు మాత్రమేనని మండిపడ్డారు.

### రైతులను అవమానించిన నేతపై చర్యలు తీసుకోవాలి

సివిల్ కాంట్రాక్టుల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు అని చెప్పి దాన్ని పాటిం చడం లేదు. వైన్స్‌లో గౌడ కులస్తులకు 23 శాతం రిజర్వేషన్ల ఊసే లేదు. మండలానికో బీసీ గురుకులం లేదు. అసలు ఏ శాఖకు ఏ మంత్రో తెలియడం లేదు. ఓ కాంగ్రెస్ నేత దొడ్డు వడ్లు పశువులే తింటాయని రైతులను అవమాన పరచాడు. తక్షణమే ఆ కాంగ్రెస్ నేత క్షమాపణ చెప్పాలని, సీఎం రేవంత్ రెడ్డి రైతులను అవమానపరిచిన ఆ నేతపై చర్యలు తీసుకోవాలని కోరారు. బీసీ డిక్లరేషన్ అమలుకు కాంగ్రెస్ ప్రభుత్వం చర్యలు తీసుకోకపోతే బీసీల ఆగ్రహానికి గురికాక తప్పదని హెచ్చరించారు.

# సీసీఎస్ ఏసీపీ ఉమామహేశ్వరరావు అరెస్ట్



హైదరాబాద్:
ఆదాయానికి మించి ఆస్తుల కేసులో సీసీఎస్ ఏసీపీ ఉమామహే శ్వరరావును ఏసీబీ అధికారులు అరెస్టు చేశారు. ఆయనకు సంబంధించి మొత్తం 17 స్థిర, చరాస్తులను గుర్తించారు.. ఘట్‌కేసర్‌లో 5 ప్రాపర్టీలను కనుగొన్నారు. ఉమామహేశ్వరరావు నివాసంలో రూ.38 లక్షల నగదు, 60 తులాల బంగారం స్వాధీనం చేసుకున్నారు. మార్కెట్ విలువ ప్రకారం రూ.3 కోట్ల పైనే ఉంటుందని అంచనా.

# రేవ్ పార్టీతో విజయవాడకు లింకులు

విజయవాడ:
బెంగుళూరు రేవ్ పార్టీతో విజయవాడకు లింకులు ఉన్నట్లు తెలుస్తుంది. పార్టీ






నిర్వాహకుడు లంకపల్లి వాసుది విజయవాడ కాగా క్రికెట్ బెట్టింగ్‌లో ఆరితేరాడని చెబుతున్నారు. గతంలో విజయవాడ కేంద్రంగా పలు వివాదాలతో సంబంధం ఉందని అంటున్నారు. క్రికెట్ బుకీ వ్యవస్థ నడిపిస్తూ ఇటీవల వాసు గ్యాంగ్ ఖరీద్కెన స్థలాలు కొన్నట్లు సమాచారం. బెంగుళూరులో రేవ్ పార్టీకి వాసు అండ్ టీమ్ కూడా పనిచేసినట్లు గుర్తించారు.

ఐదు నెలల కాంగ్రెస్ పాలన
# నిరాశాజనకం

- హామీలపై స్పష్టమైన కార్యాచరణ ప్రకటించాలి
- బోనస్‌పై మంత్రులు పూటకో మాట చెబుతున్నారు
- బీఆర్ఎస్ నేత రావుల శ్రీధర్‌రెడ్డి



హైదరాబాద్, మహానాడు:
బీఆర్ఎస్ నేత రావుల శ్రీధర్‌రెడ్డి బుధవారం తెలంగాణ భవన్‌లో మీడియా సమావేశంలో మాట్లాడారు. అధికారంలోకి వచ్చి ఐదు నెలల్కెనా పనితీరు మాత్రం పూర్తి నిరాశాజనకంగా ఉంది. కాంగ్రెస్ అభయ హస్తం అక్కరకు రాని నేస్తంగా మారింది. సీఎం రేవంత్ మంత్రులకు దేని మీద స్పష్టత లేదు. తలో రకంగా మాటలు ఉంటున్నాయి. వడ్లకు బోనస్‌పై కాంగ్రెస్ నేతలు పూటకో మాట మాట్లాడుతున్నారు. దశల వారీగా అన్ని రకాల వడ్లకు బోనస్ అంటున్నా రు. దశల వారీగా అంటే ఏమిటో అర్థం కాలేదు. అన్ని రకాల వడ్లకు 500 బోనస్ ఇవ్వాల్సిందేనని డిమాండ్ చేస్తున్నాం.

### రైతు భరోసా రూ.7,500 ఇవ్వాల్సిందే..

ఈ ఖరీఫ్‌లో రైతు భరోసా ఎకరాకు 7500 రూపాయలు ఇవ్వాలి. ప్రతి హామీపై రేవంత్ ప్రభుత్వానిది డొంక తిరుగుడు వైఖరిలా కనిపిస్తుంది. అసలు ఈ రాష్ట్రంలో వ్యవసాయ మంత్రి ఉన్నారా? అని ప్రశ్నించారు. కల్యాణ లక్ష్మి షాదీ ముబారక్ కింద తులం బంగారం ఎప్పుడిస్తారు? విద్యార్థినులకు స్కూటీలు ఎప్పుడిస్తారో చెప్పాలి. మహాలక్ష్మి కింద ప్రతి నెలా మహిళకు 2500 ఎప్పుడిస్తా రో చెప్పాలి. రైతు రుణాల మాఫీని ఆగస్టు 15 లోగా చేస్తామని దేవుళ్ల మీద ఒట్లు వేశారు. దాని అమలు కూడా అనుమానాస్పదంగా ఉంది. రుణమాఫీ కోసం కార్పొరేషన్ ఏర్పాటు చేస్తామని లీకులు ఇస్తున్నారు.కానీ, కేంద్ర ప్రభుత్వ నిబంధనల ప్రకారం కార్పొరేషన్ ఏర్పాటు చేసి రుణాలు మాఫీ చేయడం అసాధ్యం. మండలానికో ఇంటర్నేషనల్ స్కూల్ అంటున్నారు..సీఎం రేవంత్ స్వయంగా విద్యాశాఖ మంత్రిగా ఉన్నారు ..ఈ విషయంలో కార్యాచరణ ఏమి టో ప్రకటించాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ మేనిఫెస్టోలోని హామీల అమలు పై స్పష్టమైన కార్యాచరణ ప్రకటించాలని కోరారు.

# టీడీపీ అభ్యర్థిపై వైసీపీ ఫిర్యాదు



సచివాలయం, వెలగపూడి, మహానాడు:
డబ్బుతో ఓట్లు కొనుగోలు చేసిన అంబేద్కర్ కోనసీమ జిల్లా కొత్తపేట నియోజక వర్గం టీడీపీ అభ్యర్థిపై చర్యలు తీసుకోవాలని ఎన్నికల కమిషన్‌కు వైసీపీ నాయకులు ఫిర్యాదు చేశారు. టీడీపీ అభ్యర్థి ఓట్లను కొనుగోలు చేసేందుకు డబ్బులు పంచారని, ఇది మోడల్ కోడ్ ఆఫ్ కాండక్ట్‌కు విరుద్ధమన్నారు. అందుకు సంబంధించిన ఆధారాలను పార్టీ నాయకులు మల్లాది విష్ణు, గ్రీవెన్స్ సెల్ చైర్మన్ నారాయణమూర్తి అందచేశారు.

పద్మావతిని దర్శించుకున్న
# స్వరూపానందేంద్ర స్వామి

తిరుపతి :
తిరుచానూరు పద్మావతి అమ్మవారిని విశాఖ శారదా పీఠం పీఠాధిపతి స్వరూపానందేంద్ర స్వామిజీ, ఉత్తరాధికారి స్వాత్మానందేంద్ర సరస్వతి స్వామిజీలు బుధవారం దర్శించుకున్నారు. వారికి ఆలయం వద్ద సూపరింటెండెంట్ చంద్రశేఖర్, ఇన్‌స్పెక్టర్ ప్రసాద్, ఎ.వి.ఎస్.వో. సతీష్ కుమార్, అర్చకులు బాబు స్వామి ఆలయ మర్యాదలతో స్వాగతం పలికి దర్శన ఏర్పాట్లు చేశారు.
అమ్మవారి కుంకు మార్చన సేవలో పాల్గొన్న స్వామిజీలకు ఆలయాధికారులు అమ్మవారి కుంకుమ, వస్త్రం, తీర్థ ప్రసాదాలు అందజేశారు.

జూన్ 4 తర్వాత అమెరికాలో
# గూగుల్ పే నిలిపివేత




ప్రముఖ పేమెంట్స్ సంస్థ గూగుల్ పే జూన్ 4 నుంచి అమెరికాలో తన సేవలు నిలిపివేయనున్నట్లు సంస్థ తాజాగా ప్రకటించింది. గూగుల్ పే యాప్ భారత్, సింగపూర్‌లో మాత్రమే పనిచేయనుందని తెలిపింది. కంపెనీ ప్రకారం వినియోగదారులందరూ గూగుల్ వాలెట్‌కు బదిలీ చేయబడతారని వెల్లడించింది. దీంతో గూగుల్ పే సేవలు బంద్ కానున్నాయి. గూగుల్ వాలెట్‌ను ప్రమోట్ చేసేందుకే కంపెనీ ఇలాంటి చర్య తీసుకుందని భావిస్తున్నారు.

జనం గుండె చప్పుడు

# మహానాడు

www.mahanaadu.com

డిజిటల్ న్యూస్ పేపర్ || గురువారం 23, మే 2024



సింహాచలం వరాహ లక్ష్మీనరసింహస్వామి ఆలయాన్ని బుధవారం ఉండి టీడీపీ అభ్యర్థి రఘురామకృష్ణంరాజు దర్శించుకుని పూజలు నిర్వహించారు. నృసింహ జయంతి సందర్భంగా ఆలయ వంశపారంపర్య చైర్మన్ అశోకగజపతిరాజు కుటుంబసభ్యులతో కలిసి చండీ హోమంలో పాల్గొన్నారు.







## బీఆర్ఎస్‌తో పోలిస్తే కాంగ్రెస్ వెయ్యి రెట్లు బెటర్

- వ్యవసాయం, ధాన్యం సేకరణలో ముందున్నాం
- ఇది తెలంగాణ రైతుల అభిప్రాయం
- భవిష్యత్‌లో దొడ్డు వడ్లకు బోనస్ ఇస్తాం
- పేదోళ్లు కూడా సన్నబియ్యం తినాలన్నదే తమ ఉద్దేశం
- ఆర్థిక వ్యవస్థను గాడిలో పెడుతున్నాం
- వచ్చే ఎన్నికల నాటికి హామీలన్నీ పూర్తిచేస్తాం
- వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు



**హైదరాబాద్, మహానాడు:** బీఆర్ఎస్‌తో పోలిస్తే కాంగ్రెస్ ప్రభుత్వం వ్యవసాయం, ధాన్యం సేకరణలో వెయ్యి రెట్లు మేలని వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తెలిపారు. గతంతో పోలిస్తే ముందస్తుగానే కొనుగోలు కేంద్రాల ఏర్పాటు చేశాం. ఐకేపీ సెంటర్ల పెంపు గత ఏడాదితో పోలిస్తే నాలుగు లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం అదనంగా కొనుగోలు చేశాం. ధాన్యం కొనుగోళ్ల పర్యవేక్షణకు జిల్లాకొక ఐఏఎస్‌ను నియమించి ఎప్పటికప్పుడు సమీక్ష చేయిస్తున్నాం. తరుగు, తాలు పేరుతో కోతలు లేవు. గతంలో ప్రతి క్వింటాకు 7 నుంచి 10 కిలోల వరకు తరుగు పేరుతో మిల్లర్ల దోపిడీ సాగింది. ఈ దఫా ఉక్కుపాదం మోపడంతో కోతలకు చెక్ పడిరది. దీంతో ప్రతి కింటాపై రైతుకు 150 నుంచి 200 రూపాయల వరకు అదనపు లబ్ధి చేకూర్చాం. రైతులు పంట అమ్ముకున్న ఐదు రోజుల్లోనే రైతుల ఖాతాల్లోకి నగదు వేస్తున్నాం. గతంలో 45 రోజులు పట్టేది. రైతు ఎంతో వడ్డీ నష్టపోయేవాడు. ఇప్పుడు వడ్డీ వ్యాపారుల వేధింపులు లేవు.

### రైతులకు పంట నష్ట పరిహారం

కేసీఆర్ ప్రభుత్వంలో ఫసల్ బీమా యోజన లేదు. ఉంటే కనీసం పంట నష్టపరిహారం వచ్చేది. అయినప్పటికీ కాంగ్రెస్ రైతు ప్రభుత్వం కాబట్టి పంట నష్టపోయిన రైతాంగానికి నష్టపరిహారం అందిస్తోంది. ఇక ముందు ఏ ఒక్క రైతు కూడా ఇలా నష్టపోకుండా ప్రభుత్వమే రైతుల ప్రీమియం చెల్లించి పంట బీమా పథకాన్ని రూ.3,000 కోట్లు వెచ్చించి వానాకాలం నుంచి అమలు చేస్తున్నాం. తడిచిన ధాన్యాన్ని సైతం ఈ ప్రభుత్వం సేకరిస్తుంది. గతంలో కల్లాల్లో వరి కుప్పల మీద రైతులు గుండె పగిలి చనిపోయారు. కానీ మాది రైతు ప్రభుత్వం అని తెలిసి రైతులు గుండె ధైర్యంతో బతుకుతున్నారు.

### భవిష్యత్‌లో దొడ్డు వడ్లకు బోనస్

తెలంగాణలో దొడ్డు వడ్లు తినడం చాలా తగ్గిపోయింది. గత ప్రభుత్వంలో సన్న బియ్యం పేరుతోటి దొడ్డు వడ్లనే పాలిష్ చేసి అంగన్వాడీలకు, మధ్యాహ్న భోజన పథకానికి వినియోగించే వారు. అలా కాకుండా పేదలు కూడా పెద్దోళ్లు తినే సన్న బియ్యం తినాలనే సంకల్పంతో రేషన్ దుకాణాల్లో కూడా సన్న బియ్యం పంపిణీ చేయాలని ప్రభుత్వం లక్ష్యాన్ని పెట్టుకుంది. కానీ ఇతర రాష్ట్రాల నుంచి సన్నబియాన్ని దిగుమతి చేసుకోవాల్సిన పరిస్థితి ఉంది. అందుకే సన్న వడ్లను ఉత్పత్తి చేసుకునేందుకు ఈ బోనస్ పథకాన్ని ప్రవేశపెట్టాం. భవిష్యత్‌లో దొడ్డు వడ్లకు దీనిని అమలుచేస్తాం.

### ఆర్థిక వ్యవస్థను గాడిలో పెడుతున్నాం

రైతులను కాల్చుకు తిన్న బీఆర్ఎస్ అగ్ర నాయకులు ఇప్పుడు రైతుల పేర నాటకాలు ఆడుతున్నారు. సన్న వడ్లకు బోనస్ ఇస్తామని 2020లో కేసీఆర్ ప్రకటించారు. ఆ తర్వాత మూడేళ్లు అధికారంలో ఉన్నా నయా పైసా బోనస్ ఇవ్వలేదు. అందుకే ఓడగొట్టి రైతులు ఇంట్లో కూర్చోబెట్టారు. ప్రజా ప్రభుత్వం ఎక్కడా దుబారా చేయకుండా కేసీఆర్ అస్తవ్యస్థం చేసిన రాష్ట్ర ఆర్థిక వ్యవస్థను గాడిలో పెడుతున్నాం. త్వరలో అన్ని హామీలను నిలబెట్టుకుంటాం. వందరోజు ల్లోనే హామీల అమలు ప్రక్రియను ప్రారంభించాం. వచ్చే ఎన్నికల నాటికి అన్ని హామీలను పూర్తి చేసి తీరుతాం. లేకుంటే ఓట్లే అడగం. ఇప్పటికైనా బీఆర్ఎస్ నాయకులు తమ తప్పుడు ప్రకటనలు ఆపాలని హితవు పలికారు.

## శేషగిరిరావు ఆరోగ్యంపై చంద్రబాబు ఆరా

- ఫోన్‌లో బాధితుడికి పరామర్శ
- ధైర్యంగా పోరాడారని అభినందన
- పార్టీ అండగా ఉంటుందని భరోసా



**అమరావతి, మహానాడు:** మాచర్ల పాల్వాయి గేటు పోలింగ్ స్టేషన్ ఘటనకు సంబంధించి పిన్నెల్లి అనుచరుల దాడిలో గాయపడ్డ బాధితుడు నంబూరి శేషగిరిరావును టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడు ఫోన్‌లో పరామర్శించారు. ఆరోగ్య పరిస్థితిపై ఆరా తీశారు. ధైర్యంగా ఉండాలని పార్టీ అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. మీరు చూపిన ధైర్యం, పోరాటం ప్రశంసనీయమని అభినందించారు. పోలింగ్ రోజు పాల్వాయి గేటు పోలింగ్ బూత్‌లో ఈవీఎంను ధ్వంసం చేసిన పిన్నెల్లిని టీడీపీ ఏజెంట్ శేషగిరిరావు ధైర్యంగా ప్రశ్నించాడు. ఈవీఎం ధ్వంసాన్ని అడ్డుకు నే ప్రయత్నం చేసిన ఆయనపై అదేరోజు ఇంటి దగ్గరే మారణాయుధాలతో పిన్నెల్లి అనుచరులు దాడి చేశారు. తాజాగా ఈవీఎం ధ్వంసం ఘటనలో పిన్నెల్లిపై కేసు నమోదు కావడంతో శేషగిరిరావు అజ్ఞాతం వీడి బయటకు వచ్చారు.

## వైసీపీ డబ్బు పంచితే...కూటమికి ఓట్లేశారు

- రూ.5 వేల కోట్లు ఎక్కడి నుంచి వచ్చాయి?
- విదేశాల నుంచి జగన్ ఇక తిరిగి రాడు
- రాష్ట్రాన్ని భ్రష్టుపట్టించి ఎంజాయ్ చేస్తున్నాడు
- ఈవీఎంలను మార్చొచ్చు..ఈసీ జరజాగ్రత్త
- పోస్టల్ బ్యాలెట్లు 99 శాతం కూటమికే..
- తిరుపతి కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి చింతామోహన్



**తిరుపతి, మహానాడు:** సీఎం జగన్‌పై తిరుపతి కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి చింతామోహన్ సంచలన వ్యాఖ్య లు చేశారు. డబ్బులు వైసీపీ నేతలు పంచితే ఓట్లు మాత్రం కూటమికి పడ్డాయని పేర్కొన్నారు. గెలుపు కోసం వైసీపీ నేతలు రాష్ట్రంలో రూ.5 వేల కోట్లు ఖర్చు పెట్టారు..ఆ డబ్బు ఎక్కడి నుంచి వచ్చిందని ప్రశ్నించారు. రాష్ట్రాన్ని భ్రష్టు పట్టిం చి జగన్మోహన్‌రెడ్డి విదేశాల్లో ఎంజాయ్ చేస్తున్నారని మండిపడ్డారు. విదేశాలకు వెళ్లిన జగన్ ఇక ఆంధ్రప్రదేశ్‌కు తిరిగిరాడని వ్యాఖ్యానించారు. పోస్టల్ బ్యాలెట్లు 99 శాతం కూటమికి పడ్డాయని తెలిపారు. ప్రజాస్వామ్యాన్ని కూనీ చేసిన జగన్‌ను ఆస్కార్‌కు ఎంపిక చేయాలన్నారు. శ్రీకాళహస్తిలో వైసీపీ అభ్యర్థి 80 కోట్లు పెట్టాడు...గూడూరు నియోజక వర్గంలో వైసీపీ అభ్యర్థిని గెలిపించాలని రూ.45 కోట్లు డీఎస్పీ పంపిణీ చేశారు. తిరుపతి జిల్లాలోని ఏడు నియోజక వర్గాల్లో ఒక్కో ఓటుకు రూ.4 వేలు ఇచ్చారు.

సార్వత్రిక ఎన్నికలను సజావుగా నిర్వహించడంలో ఎన్నికల కమిషన్ పూర్తిగా విఫలమైందన్నారు. ఈవీఎంలను మార్చే అవకాశం ఉందని, ఈసీ జాగ్రత్త వహించాలని హెచ్చరించారు. నరేంద్ర మోడీ అధికారంలోకి వచ్చే ప్రసక్తే లేదని పేర్కొన్నారు.

## వైసీపీ నేతలను రాజకీయంగా బహిష్కరించాలి

- కౌంటింగ్‌కు ఏజెంట్లుగా అనుమతించొద్దు
- మాచర్ల టీడీపీ అభ్యర్థి జూలకంటి బ్రహ్మానందరెడ్డి



**మాచర్ల, మహానాడు:** ఈవీఎంను ధ్వంసం చేసిన ఘటనకు కారకులైన వైసీపీ నేతలను రాజకీయాల నుంచి శాశ్వతంగా బహిష్క రించాలని మాచర్ల టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి జూలకం టి బ్రహ్మారెడ్డి కోరారు. వీరిని కౌంటింగ్ ఏజెంట్లుగా కూడా అనుమతించకూ డదని సూచించారు. ఈసీ స్పందించి తక్షణ చర్యలు తీసుకోవాలని కోరారు. కౌంటింగ్ రోజు ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా పటిష్ఠ బందోబస్తు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. సీఎస్ జవహర్‌రెడ్డి కనుసన్నల్లో వైసీపీ మూకలు దాడులకు యత్నించాయని ఆరోపించారు.

## ఐదేళ్ల అరాచకానికి ముగింపు దగ్గరపడింది

- జూన్ 4న రాష్ట్రంలో కొత్త శకం ఆరంభం
- వైసీపీకి తొత్తులైన పోలీసులను వదిలేది లేదు
- చట్టపరంగా శాశ్వతంగా ఇంటికి పంపిస్తాం
- ఈవీఎంను ధ్వంసం చేసిన పిన్నెల్లిని అరెస్టు చేయలేదు
- గురజాల టీడీపీ అభ్యర్థి యరపతినేని శ్రీనివాసరావు

**గురజాల, మహానాడు:** పల్నాడు జిల్లా గురజాల టీడీపీ అభ్యర్థి యరపతినేని శ్రీనివాసరావు బుధవారం మీడియా సమావేశంలో మాట్లాడారు. పోలింగ్ రోజు రెంటచింతల మండలం పాల్వాయి గేటులో ఈవీఎం పగలగొట్టినా ఇంతవరకు మాచర్ల అభ్యర్థి పిన్నెల్లి రామకృష్ణారెడ్డిని అరెస్టు చేయకపోవడం పోలీసుల నిర్లక్ష్యానికి నిదర్శనమని, ఎన్నికల సంఘం ఎంత ఉదాసీనంగా వ్యవహరి స్తుందో అర్థమవుతుందన్నారు. ఐదేళ్ల అరాచకానికి, వైసీపీ ప్రభు త్వానికి ముగింపు సమయం దగ్గర పడిరదని వ్యాఖ్యానించారు. జూన్ 4న ఆంధ్రప్రదేశ్ రాజకీయాల్లో కొత్త శకం ఆరంభం కానుందని, కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాబోతుందని స్పష్టం చేశారు.

### పోలీసులపై దర్యాప్తు చేయించి చర్యలు తీసుకుంటాం

ఐదేళ్ల పాలనలో పోలీసు వ్యవస్థ నిర్వీర్యం అయిపోయింది. కొంతమంది అధికా రులు నిజాయితీగా పనిచేసినా కొంతమంది పోస్టింగుల కోసం బరితెగించి పోలీసు శాఖకే మచ్చ తెచ్చే పరిస్థితికి తీసుకువచ్చారు. దాంట్లో చాలామంది ఐపీఎస్ ఆఫీసర్లు ఉండటం కూడా దురదృష్టకరం. వ్యవస్థలను రక్షించాల్సిన ఐఏఎస్, ఐపీఎస్ లే "జీ హుజూర్" అని ఒక క్రిమినల్ ముందు, జైలుకి పోయి వచ్చిన వ్యక్తి ముందు మోకరిల్లటం ప్రజాస్వామ్యానికి మచ్చ. గురజాల, మాచర్ల నియోజకవర్గాల్లో ఎవరైతే పోలీసులు వైసీపీ ఎమ్మెల్యేలకు వత్తాసు పలికారో వారిపై దర్యాప్తు చేయించి చట్టపరంగా చర్యలు తీసుకుంటాం.

### తప్పుడు కేసులు పెట్టి కొట్టారు

నియోజవర్గంలో కొంతమంది పోలీసులు వైసీపీకి తొత్తులుగా మారి ఇష్టారా జ్యంగా తప్పుడు కేసులు పెడుతున్నారు. తంగెడ గ్రామంలో ఏకంగా పోలింగ్ బూత్‌ల మీదే బాంబులు వేస్తే టీడీపీ వాళ్ల మీద 307 కేసు పెట్టడం విడ్డూరం. అదేవిధంగా మాదినపాడు గ్రామంలో కార్యకర్తలను కొట్టడం, కొత్తపాలెం, మోర్జంపాడు గ్రామాల్లో తప్పుడు కేసులు పెట్టి కొట్టడం దేనికి సంకేతమో ఆ కొట్టిన ఎస్ఐ, సీఐ చెప్పాలి. జూన్ 4 తర్వాత అసలైన పోలీసులను మీరు చూ స్తారు. పోలీసు వ్యవస్థకే మచ్చ తెచ్చిన అధికారులను శాశ్వతంగా ఇంటికి పంపి స్తాం. సిట్ దర్యాప్తు కూడా సక్రమంగా జరగాల్సిన అవసరం ఉంది.

### వాళ్లను వదిలే సమస్యే లేదు



రాష్ట్ర భవిష్యత్‌ను అంధకారంలోకి నెట్టిన జగన్ జైలుకు పోవడం ఖాయం. అడ్డగోలుగా వ్యవహరించిన పిన్నెల్లి రామకృష్ణారెడ్డి లాంటివాళ్లు, కాసు మహేష్ రెడ్డి లాంటి వాళ్లు ఇంటికి పోవడం ఖాయం. ఇలాంటి వ్యక్తులను నమ్ముకుని పోలీసులు పోస్టింగుల కోసం బరితెగిస్తే మూల్యం చెల్లిస్తారని చెప్పాం. ఈరోజు అదే జరుగుతుంది. మిమ్మల్ని అడ్డం పెట్టుకుని అక్రమాలు చేసిన వాళ్లు పరార య్యే పరిస్థితిలో ఉన్నారు. జూన్ 4 తర్వాత మిమ్మల్ని ఎవరు రక్షిస్తారో కూడా ఇప్పటికే మీకు అర్థమయ్యే ఉంటుంది. కార్యకర్తలపై నోరుపారేసుకున్న, చేయి చేసుకున్న వాళ్లను వదిలే సమస్య లేదు.


8

జనం గుండె చప్పుడు

# మహానాడు

www.mahanaadu.com

డిజిటల్ న్యూస్ పేపర్ గురువారం 23, మే 2024



## “భజే వాయు వేగం”

ప్రతిష్ఠాత్మక నిర్మాణ సంస్థ యూవీ క్రియేషన్స్ సమర్పణలో యూవీ కాన్సెప్ట్స్ బ్యానర్ పై హీరో కార్తికేయ గుమ్మకొండ హీరోగా నటిస్తున్న సినిమా “భజే వాయు వేగం”. ఐశ్వర్య మీనన్ హీరోయిన్ గా నటిస్తోంది. హ్యాపీ డేస్ ఫేమ్ రాహుల్ టైసన్ కీలక పాత్రను పోషిస్తున్నాడు. ఎమోషనల్ యాక్షన్ థ్రిల్లర్ కథతో దర్శకుడు ప్రశాంత్ రెడ్డి ఈ చిత్రాన్ని రూపొందిస్తున్నారు. అజయ్ కుమార్ రాజు.పి. కో ప్రొడ్యూసర్ గా వ్యవహరిస్తున్నారు. ఈ నెల 31న “భజే వాయు వేగం” సినిమా ప్రపంచవ్యాప్తంగా గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్ కు రెడీ అవుతోంది. ఈ సినిమాను నేషనల్ వైడ్ గా ప్రముఖ నిర్మాత, డిస్ట్రిబ్యూటర్ ధీరజ్ మొగిలినేని తన ధీరజ్ మొగిలినేని ఎంటర్ టైన్ మెంట్స్ సంస్థ ద్వారా రిలీజ్ చేస్తున్నారు. ‘బేబి’, ‘గుంటూరు కారం’, ‘హనుమాన్’, ‘గామి’, ‘ఓం భీమ్ బుష్’, ‘టిల్లు స్క్వేర్’ వంటి సూపర్ హిట్ సినిమాల డిస్ట్రిబ్యూటర్ గా సక్సెస్ ఫుల్ జర్నీ చేస్తున్నారు ధీరజ్ మొగిలినేని.

### మే 24న రాబోతోన్న
## ‘సి.డి’ సెన్సార్ పూర్తి

అదా శర్మ ప్రస్తుతం నేషనల్ వైడ్‌గా క్రేజీ బ్యూటీగా మారిపోయారు. ది కేరళ ఫైల్స్, బస్తర్ వంటి సినిమాలతో అదా శర్మ రేంజ్ మారిపోయింది. చాలా కాలం తరువాత అదా శర్మ ప్రస్తుతం తెలుగు వారిని పలకరించేందుకు వస్తున్నారు. అదా శర్మ తెలుగులో నటించి చాలా కాలమే అవుతోంది. అందువల్ల ‘సి.డి. క్రిమినల్ ఆర్ డెవిల్’ అనే సినిమాపై మంచి అంచనాలు ఏర్పడ్డాయి. కృష్ణ అన్నం దర్శకత్వం వహించిన ఈ మూవీని ఎస్ఎస్‌సిఎమ్ ప్రొడక్షన్స్ బ్యానర్‌పై నిర్మించారు. ఈ మూవీకి గిరిధర్ ఎగ్జిగూటివ్ ప్రొడ్యూసర్‌గా వ్యవహరించారు. అసలే ఇప్పుడు హారర్,



యాక్షన్, సస్పెన్స్, థ్రిల్లర్ జానర్లకు ఎక్కువుగా డిమాండ్ ఉంది. కంటెంట్, కాన్సెప్ట్ బేస్డ్ సినిమాలు ఎక్కువగా సక్సెస్ అవుతున్నాయి. ‘సి.డి. క్రిమినల్ ఆర్ డెవిల్’ అనే సినిమా కూడా ఓ డిఫరెంట్ కాన్సెప్ట్‌తో రాబోతోంది. ఇప్పటికే విడుదల చేసిన పోస్టర్స్, టీజర్, ట్రైలర్ ఇలా అన్నీ కూడా సినిమా మీద అంచనాలు పెంచేశాయి. ఇక ఇప్పుడు ఈ చిత్రానికి సంబంధించిన సెన్సార్ కార్యక్రమాలు పూర్తయ్యాయి. సెన్సార్ సభ్యులు ఈ చిత్రానికి యూ/ఏ సర్టిఫికేట్‌ను జారీ చేశారు. మే 24న ఈ చిత్రం భారీ ఎత్తున విడుదల కాబోతోంది. ఇప్పటికే ఆడియెన్స్‌లో మంచి బజ్‌ను క్రియేట్ చేయడం, సెన్సార్ నుంచి మంచి రిపోర్ట్ రావడంతో మరింత అంచనాలు పెరిగాయి. ఈ మూవీలో రీసెంట్ సెన్సేషన్ అదా శర్మ కీలక పాత్ర పోషిస్తుండగా.. విశ్వంత్, జబర్దస్త్ రోహిణి, భరణి శంకర్, రమణ భార్గవ్, మహేష్ విట్టా ఇతర ముఖ్య పాత్రల్లో కనిపించనున్నారు.

## ‘తండేల్’ నుంచి అదిరిపోయే పిక్

నాగ చైతన్య, సాయి పల్లవి జంటగా చందూ మొండేటి దర్శకత్వంలో రూపొందుతున్న మోస్ట్ ఎవైటెడ్ మూవీ ‘తండేల్’. గీతా ఆర్ట్స్ బ్యానర్‌పై అల్లు అరవింద్ సమర్పణలో అత్యంత భారీ బడ్జెట్‌తో బన్నీ వాసు ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. తాజాగా హీరో నాగ చైతన్య సినిమాలోని ఒక ఫోటోని ని సోషల్ మీడియాలో షేర్ చేశారు. ఈ ఫోటోలో నాగ చైతన్య పల్లెటూరి గెటప్‌లో కనిపిస్తున్నారు. చొక్కా , నల్ల ప్యాంటు ధరించి, మెడలో రెడ్ టవల్ తో మ్యాసీ హెయిర్, గుబురు గడ్డం, చేతిలో తాడుతో పడవలో నిలబడి, ఆకట్టుకునే చిరునవ్వుతో మెరుస్తూ కనిపించారు నాగచైతన్య. ప్రస్తుతం ఈ పోస్టర్ సోషల్ మీడియా ట్రెండ్ అవుతోంది. తండేల్ లో మత్స్యకారుడి పాత్ర కోసం నాగచైతన్య ఇంటెన్స్ ట్రెనింగ్ తీసుకొని కంప్లీట్ గా మేకోవర్ అయ్యారు. తన యాసపై ప్రత్యేక శిక్షణ తీసుకున్నారు. ఈ సినిమాలో శ్రీకాకుళం స్లాంగ్‌లో డైలాగులు చెప్పనున్నారు నాగచైతన్య.





## ‘క్వీన్ ఆఫ్ మాసెస్’ కాజల్ అగర్వాల్ “సత్యభామ” ట్రైలర్

‘క్వీన్ ఆఫ్ మాసెస్’ కాజల్ అగర్వాల్ లీడ్ రోల్ లో నటిస్తున్న సినిమా “సత్యభామ”. నవీన్ చంద్ర అమరేందర్ అనే కీలక పాత్రను పోషిస్తున్నారు. ఈ చిత్రాన్ని అవురమ్ ఆర్ట్స్ పతాకంపై బాబీ తిక్క, శ్రీనివాసరావు తక్కలపల్లి నిర్మిస్తున్నారు. “మేజర్” చిత్ర దర్శకుడు శశికిరణ్ తిక్క సమర్పకులుగా వ్యవహరిస్తూ స్క్రీన్ ప్లే అందించారు. క్రైమ్ థ్రిల్లర్ కథతో దర్శకుడు సుమన్ చిక్కాల రూపొందించారు. “సత్యభామ” సినిమా త్వరలో గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్ కు వస్తోంది. తాజాగా ఈ చిత్ర ట్రైలర్ రిలీజ్ అనౌన్స్ మెంట్ చేశారు మేకర్స్. ఈ నెల 24న హైదరాబాద్ లో నటసింహం బాలకృష్ణ చేతుల మీదుగా “సత్యభామ” సినిమా ట్రైలర్ రిలీజ్ చేయబోతున్నట్లు దర్శక నిర్మాతలు ప్రకటించారు. బాలకృష్ణ అతిథిగా వస్తుండటంతో “సత్యభామ” మూవీకి మరింత క్రేజ్ ఏర్పడటం ఖాయమని చెప్పుకోవచ్చు.




### ‘రాజు యాదవ్’
## ఫీల్ మై స్మైల్ సాంగ్

బుల్లి తెర కమల్ హాసన్‌గా పాపులరైన జబర్దస్త్ ఫేమ్ గెటప్ శ్రీను హెూల్సమ్ ఎంటర్ టైనర్ ‘రాజు యాదవ్’ తో హీరోగా ఆరంగేట్రం చేస్తున్నారు. ఈ చిత్రం ద్వారా కృష్ణమాచారి దర్శకునిగా పరిచయం అవుతున్నారు. సాయి వరుణవి క్రియేషన్స్, చరిష్మా డ్రీమ్స్ ఎంటర్‌టైన్‌మెంట్ బ్యానర్‌లపై కె. ప్రశాంత్ రెడ్డి, రాజేష్ కల్లెపల్లి సంయుక్తంగా ఈ ప్రాజెక్ట్‌ను నిర్మించారు. మే 24న రాజు యాదవ్ విడుదల కానుంది. తాజాగా బ్లాక్ బస్టర్ డైరెక్టర్ కొరటాల శివ ‘రాజు యాదవ్’ నుంచి ఫీల్ మై స్మైల్ సాంగ్ ని లాంచ్ చేసిన యూనిట్ కి అభినందనలు తెలిపారు. స్టార్ కంపోజర్ హర్షవర్ధన్ రామేశ్వర్ ఈ పాటని ఫీల్ గుడ్ మెలోడీ నెంబర్ గా కంపోజ్ చేశారు. కాసర్ల శ్యాం అందించిన లిరిక్స్ అద్భుతంగా ఆకట్టుకున్నాయి. యశస్వి కొండేపూడి తన లవ్లీ వాయిస్ తో మెస్మరైజ్ చేశాడు. ఈ పాటలో లీడ్ పెయిర్ కెమిస్ట్రీ చాలా ఇంట్రస్టింగ్ గా వుంది. ఇప్పటికే విడుదలైన ఈ సినిమా టీజర్, ట్రైలర్, పాటలకు అద్భుతమైన రెస్పాన్స్ వచ్చింది. ఈ చిత్రాన్ని ప్రముఖ నిర్మాత బన్నీ వాస్ ఏపీ, తెలంగాణలో గ్రాండ్ గా విడుదల చేయబోతున్నారు. రాజు యాదవ్.. లవ్, కామెడీతో పాటు హృదయాన్ని హత్తుకునే భావోద్వేగాలతో అలరించనుంది.

## వైవిఎస్ చౌదరి దర్శకత్వంలో సెన్సేషనల్ ప్రాజెక్ట్

ఎన్నో అద్భుతమైన చిత్రాలతో తనకంటూ ఒక ప్రత్యేక మార్క్ ని క్రియేట్ చేసుకున్నారు దర్శకుడు వైవిఎస్ చౌదరి. దర్శకునిగా రచయితగా నిర్మాతగా అనేక విజయవంతమైన చిత్రాలని అందించారు. శ్రీ సీతా రాముల కళ్యాణం చూతము రారండి, సీతారామ రాజు, లాహిరి లాహిరి లాహిరిలో, సీతయ్య, దేవదాసు లాంటి బ్లాక్ బస్టర్స్ తో ప్రేక్షకులను అద్భుతంగా అలరించిన దర్శకుడు వైవిఎస్ చౌదరి నుంచి మరో సెన్సేషనల్ ప్రాజెక్ట్స్ రాబోతుంది. మే 23 దర్శకుడు వైవిఎస్ చౌదరి పుట్టిన రోజు. అలాగే ఆయన అభిమాన దర్శకులు, దర్శకేంద్రులుశ్రీ కె. రాఘవేంద్రరావుగారి జన్మదినాన్ని పురస్కరించుకొని ఈ సంవత్సరంలోనే ఓ సెన్సేషనల్ ప్రాజెక్ట్ కు శ్రీకారం చుట్టబోతున్నారు వైవిఎస్ చౌదరి. ప్రతిభగల కొత్త నటీనటులతో.. న్యూ ఏజ్ యూనిక్ కంటెంట్ తో హై టెక్నికల్ వాల్యూస్ తో ఈ ప్రాజెక్ట్ వుండబోతోంది. ఈ సినిమాకి సంబధించిన పూర్తి వివరాలు త్వరలోనే తెలియజేయనున్నారు.



Published by **Bodepudi Venkata Subbarao Managing Director** on behalf of Mahanadu Media pvt ltd. **Editor: Marthi Subrahmanyam** Phone: 9705311144